**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వర్తమాన వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

వరంగల్

గురువారం 31 అక్టోబర్ 2024

పేజీలు :8


హన్మకొండ-భూపాలపల్లి-ములుగు-మహబూబాబద్-జనగాం

# పెళ్లిళ్లే... పెళ్లిళ్లు





తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ పెళ్లిళ్ల సందడి మొదలైంది. నవంబర్ 12 నుంచి డిసెంబర్ 16 వరకు సుమారు 18 ముహూర్తాలు ఉన్నాయని పండితులు అంటున్నారు.ముహూర్తాలు ఉండడంతో తల్లిదండ్రులు...తమ పిల్లల పెళ్లి ఏర్పాటు చేసుకుంటున్నారు. దీంతో ఫంక్షన్ హాళ్లు, పురోహితులకు, మంగళ వాయిద్యాలు, ఫుడ్ క్యాటరింగ్, డెకరేషన్, ఫొటోగ్రాఫర్లకు, షామియానా , పూలదండలు, పండ్లు... తదితర వ్యాపారులకు ఈ కొన్ని రోజులు చేతి నిండా పని దొరకనుంది.నవంబర్ నెలలోని 12, 13, 17, 18, 22, 23, 25, 26, 28, 29 తేదీల్లో, డిసెంబర్ 4, 5, 9, 10, 11, 14, 15, 16 తేదీల్లో ముహూర్తాలు ఉన్నాయని పండితులు చెబుతున్నారు. ఈ ముహూర్తాలు దాటితో సంక్రాంతి మూఢాలు వస్తాయి. మళ్లీ శుభకార్యాలకు ఫిబ్రవరి, మార్చి నెల వరకు ఆగాల్సి ఉంటుంది. నవంబర్, డిసెంబర్ నెలలో వరుస ముహూర్తాలతో కళ్యాణ మండపాలకు డిమాండ్ భారీగా పెరిగింది. నెల రోజుల ముందే బుకింగ్స్ అయిపోయాయని నిర్వాహకులు చెబుతున్నారు. హోదాకు తగిన విధంగా ఉండేలా ఎక్కువ మంది ఏసీ ఫంక్షన్ హాల్స్ ను బుక్ చేసుకుంటున్నారు.కళ్యాణ మండపాల నిర్వాహకులు...కంబైన్డ్ ప్యాకేజీలు ఇస్తున్నారు. కేటరింగ్, మండపం డెకరేషన్, పురోహితులు, బ్యాండ్ ఇలా అన్ని కలిపి ఒక ప్యాకేజీ రూపంలో చెబుతున్నారు. ప్రాంతాన్ని బట్టి కళ్యాణ మండపాలకు రూ.40 వేల నుంచి రూ.లక్ష వరకు వసూలు చేస్తున్నారు. అలాగే - మిగతా3లో



# తుదిదశకు కాళేశ్వరం విచారణ

**కరీంనగర్**

తెలంగాణలో న్యాయవిచారణలు కీలక దశకు చేరుకుటున్నా యి. కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్‌కు కీలకమైన ఆధారా లు లభించాయని అన్ని వేళ్లా కేసీఆర్ వైపే చూపిస్తున్నాయన్న ప్రచారం ఊపందుకుంటోంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలక బాధ్యతలు నిర్వహించిన నల్లా వెంకటేశ్వర్లు ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ముఖ్యమైన ఫైళ్లను న్యాయ విచారణ కమిషన్ చైర్మెన్ జస్టిస్ పీసీ ఘోష్‌కు అందజేశారు. గతంలోనూ ఆయనను కమిషన్ పిలిచి ప్రశ్నించింది. ఇప్పుడు ఆయన ఒక్కటి కూడా దాచుకోకుండా పూర్తి వివరాలు ఇచ్చినట్లుగా చెప్పుకుంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రతి నిర్ణయం కేసీఆర్‌దేనని ఇప్పటి వరకూ విచారణకు హాజరైన అధికారులు చెబుతూ వచ్చా రు. నిర్ణయాలు, అధికారిక వ్యవహారాలు, ప్లానింగ్, డిజైనింగ్, ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి అన్ని - మిగతా2లో

# కారు దిగి... సైకిల్ ఎక్కేస్తారా...

మెదక్

తెలంగాణలో టీడీపీ బలోపేతం అవుతుందా? కారు పార్టీ ఖాళీ అవుతుందా? తెలంగాణలో నేతలు సైకిల్ ఎక్కేందుకు సిద్ధమవుతున్నారా? టీడీపీ హైకమాండ్‌తో కొందరు టచ్‌లో ఉన్నారా? పార్టీ మెంబర్‌షిప్ నేపథ్యంలో నేతలు బయటకు వస్తున్నారా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.మాజీ మంత్రి, నటుడు బాబు మోహన్ టీడీపీలో చేరారు. ఆందోల్ నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ఈ విషయాన్ని ఆయన స్వయంగా వెల్లడించారు. ఈ మేరకు మెంబర్‌షిప్‌తో తీసుకున్న ఫోటోను విడుదల చేశారు.గతంలో బాబుమోహన్ బీజేపీలో ఉండేవారు. మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. కొద్దిరోజుల కిందట హైదరాబాద్ వచ్చిన టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబును పార్టీ ఆఫీసులో కలిశారు. అప్పుడే పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.రెండురోజుల కిందట సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించింది టీడీపీ పార్టీ. సీఎం చంద్రబాబు పిలుపు మేరకు ఏపీలోని అన్ని జిల్లాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా సాగుతోంది. తెలంగాణలోనూ సభ్యత్వం నమోదు కార్యక్రమం ఊపందుకుంది. పలువురు కీలక నేతలు సభ్యత్వం తీసుకున్నారు. ముున్ముందు వారి జాబితా పెరగనున్నట్లు వార్తలు వస్తున్నాయితెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు నేతలు టీడీపీ వైపు చూస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బీఆర్ఎస్‌లో సగానికి పైగా ఉన్న నేతలంతా టీడీపీకి చెందినవారే. తమకున్న పాత పరిచయాల నేపథ్యంలో ఆయా నేతలు మంతనాలు జరుపుతున్నట్లు వార్తలు హంగామా చేస్తున్నాయి.గతంలోకి ఒక్కసారి వెళ్తే.. ఢిల్లీ పర్యటనకు వెళ్తున్న సీఎం చంద్రబాబును మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కలిశారు. ఈ సందర్భంగా మాటల సారాంశాన్ని తీగల మీడియాతో పంచుకున్నారు. తెలంగాణలో కూడా టీడీపీ మరింత బలోపేతం కావాలన్నది బాబు ఆలోచనగా పేర్కొన్నారు.తాను టీడీపీలో చేరుతున్నట్లు ప్రకటించారాయన. టీటీడీపీని మరింత పటిష్టం చేసేలా, బాబు ఆలోచనలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. తెలంగాణలో టీడీపీకి బలమైన కేడర్ ఉంది. ఈ నేపథ్యంలో పార్టీని బలోపేతం చేయడానికి కీలక నేతలు రంగంలోకి దిగినట్లు సమాచారం. గతంలో మాదిరిగా కాకుండా ఉనికి కాపాడుకొనేందుకు ప్రయత్నిస్తోందన్న వాదన కూడా లేకపోలేదు.

## పెళ్లిళ్లే... పెళ్లిళ్లు...

-మొదటిపేజీ తరువాయి

దీపావళి, పెళ్లిళ్ల ముహూర్తాలు ఉండడంతో బంగారం, వస్త్ర దుకాణాలు రద్దీ ఉంటున్నాయి. మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి వాళ్లు బంగారం కోసం స్థానిక జ్యువెలర్స్ షాపులకు వెళ్తున్నారు. సంపన్నులు మాత్రం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి ప్రాంతాలకు వెళ్లి ఆభరణాలు కొనుగోలు చేస్తున్నారు.తెలుగు రాష్ట్రాల్లో పెళ్లిళ్లంటే ఎంతో మందికి ఉపాధి. పురోహితులు, మంగళ వాయిద్యాలు, రజకులు, విద్యుత్, మండపాల అలంకరణ, మైక్ సెట్లు, లైటింగ్, భోజనాల తయారీ, షామియానా, బంగారం, వెండి ఆభరణాల తయారీ, వస్త్ర దుకాణాలు, నిత్యావసరాలు, విస్తరాకులు...ప్రత్యక్షంగా, పరోక్షంగా వందల మంది పెళ్లిళ్లపై ఉపాధి పొందుతున్నారు.

# జైలుకు సికింద్రబాద్ సబ్ రిజిస్ట్రార్ జ్యోతి

**హైదరాబాద్ :** మరో అవినీతి తిమింగలాన్ని అధికారులు అరెస్ట్ చేశారు. బతికున్న వ్యక్తిని మృతి చెందినట్లు నకిలీ పత్రాలు సృష్టించి, కాసులకు కక్కుర్తిపడి ఏకంగా రూ.కోటి విలువైన స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసిన కేసులో ఓ సబ్ రిజిస్ట్రార్‌పై కేసు నమోదైంది. దీంతో పోలీసులు సదరు అవినీతి అధికారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. ఈ ఘటన సికింద్రాబాద్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. సికింద్రాబాద్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్‌గా ఉన్న జ్యోతి అనే అధికారి గతంలో కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసింది. అయితే సబ్ రిజిస్ట్రార్‌గా ఉన్న సమయంలో ఓ స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. దీంతో పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. హైదరాబాద్ నగరంలోని ఉప్పుగూడ హనుమాన్‌నగర్‌కు చెందిన లెండ్యాల సురేశ్ అనే వ్యక్తికి.. జీడిమెట్ల ఠాణా పరిధిలోని సుభాష్‌నగర్-వెంకటాద్రినగర్ సర్వే నంబరు 33/8, 33/11లలో రెండు వందల గజాల ఖాళీ స్థలం ఉంది. దీని ప్రస్తుత మార్కెట్ విలువ సుమారు రూ. కోటి వరకు ఉంటుందని అంచనా. ఈ స్థలాన్ని స్థానిక నేత పద్మజారెడ్డి అలియాస్ కుత్బుల్లాపూర్ పద్మక్క కబ్జా చేసింది. అప్పట్లో కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసిన జ్యోతి.. ఈ ల్యాండ్ రిజిస్ట్రేషన్ కోసం పద్మజా రెడ్డికి సహకరించింది. సురేశ్ 1992లో మృతి చెందాడని, మరో యువకుడిని తీసుకువచ్చి, అతడే వారసుడంటూ నకిలీ ధ్రువపత్రాలను జ్యోతి సృష్టించింది. ఈ మేరకు నకిలీ మరణ ధ్రువీకరణపత్రం, నకిలీ పాన్‌కార్డు, ఆధార్‌కార్డులు సృష్టించారు. వాటి సాయంతో పద్మజారెడ్డి సోదరి నాగిరెడ్డి కోమలకుమారి పేరిట గతేడాది ఫిబ్రవరిలో స్థలాన్ని రిజిస్ట్రేషన్ పూర్తి చేశారు.ఇటీవల ఆ స్థలం చుట్టూ గోడ నిర్మించడంతో అనుమానం వచ్చిన సురేశ్ ఆరా తీయడంతో అసలు మోసం బయటపడింది. దీంతో ఆగస్టు 16న జీడిమెట్ల పోలీసులకు సురేశ్ ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేపట్టిన ఇన్‌స్పెక్టర్ మల్లేశ్, ఎస్ఐ హరీశ్‌లు పద్మజారెడ్డి, ఆమెకు సహకరించిన మరో ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. విచారణలో అప్పటి సబ్ రిజిస్ట్రార్ జ్యోతి పాత్ర కూడా ఉన్నట్లు తేలింది. దీంతో మంగళవారం పోలీసులు సికింద్రాబాద్ సబ్ రిజిస్ట్రార్ జ్యోతిని అరెస్టు చేసి మేడ్చల్ జిల్లా కోర్టులో హాజరుపరిచారు. విచారణ నిమిత్తం కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది.

## తుదిదశకు కాళేశ్వరం విచారణ

-మొదటిపేజీ తరువాయి

వివరాలనూ విచారణ కమిషన్ సేకరించింది. డీపీఆర్ అంశాలు కూడా కమిషన్‌కు చేరాయని భావిస్తున్నారు. డీపీఆర్‌ను అప్పటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆమోదించారని అధికారులు స్ప,?టం చేశారు. కాళేశ్వరం డిజైన్లనూ ఫైనల్ చేయాలని కేసీఆర్ ఆదేశించారని ఇందుకు సంబంధించి పలు సమావేశాలు, మినిట్స్‌కు సంబంధించిన ఫైళ ,, మూడు బ్యారేజీల వివరాలను కమిషన్‌కు చేరినట్లుగా ప్రచారం జరుగుతోంది. విచారణ కమిషన్‌కు చేరిన ఫైళ్లలో ఉన్నతాధికారులు, కాళేశ్వరం బాధ్యతలు చూసిన సీఈలు, ఎస్ఈలు, ఈఈలు, ఏఈలు తీసుకున్న నిర్ణయాలు ఉన్నాయి. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల వైఫల్యానికి రకరకాల కారణాలు ఉన్నాయనీ, అందులో బ్లాకులు కుంగడానికి, సీపేజీలు రావడానికి పిల్లర్ల కింద ఇసుక కదిలిపోవడమే కారణమని ఇప్పటికే నివేదికలు ఇచ్చారు. పీసీ ఘోష్ కమిషన్ అధికారుల స్థాయిలో క్రాస్ ఎగ్జామినేషన్ కూడా చేస్తున్నారు. దీంతో అధికారులు ఒక్కటి కూడా దాచడానికి అవకాశం లేకుండా పోతోంది. ఆ ప్రాజెక్టు వ్యవహారంలో జరిగింది మొత్తం విచారణ కమిషన్‌కు వెల్లడించారని చెబుతున్నారు.అధికారుల స్థాయిలో విచారణ దాదాపుగా పూర్తి కావడంతో తదుపరి విచారణకు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులను పిలిచే అవకాశం ఉందని జలసౌధలో ప్రచారం జరుగుతోంది. అధికారుల వాంగ్మూలాలు అన్నీ మాజీ సీఎం కేసీఆర్, మాజీ సాగునీటి శాఖ మంత్రి టి.హరీశ్‌రావును బుక్ చేసేలా ఉన్నాయి. ప్రాజెక్టు వైఫల్యానికి కారకులను తేల్చే క్రమంలో ఎవరినైనా పిలుస్తామనీ, విచారణకు రాకపోతే అప్పటి పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకుం టామని గతంలో జస్టిస్ ఘోష్ చెబుతున్నారు. ఎన్డీఎస్ఏ, పోలీస్ విజిలెన్స్ నివేదికల ఆధారంగా కమిషన్ విచారణ చేస్తారు. రాజకీయ నేతలకు నోటీసులు ఇస్తే ఈ కేసు సంచలనం అవుతుంది.

# దర్శన్‌కు మధ్యంతర బెయిల్



**బెంగళూరు :** ఇుకాస్వామి హత్యకేసులో ఐదు నెలలుగా జైలు జీవితం గడుపుతున్న కన్నడ నటుడు దర్శన్. ఎట్టకేలకు అతనికి బెయిల్ మంజూరు అయ్యింది. దర్శన్‌కు కర్ణాటక హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. దర్శన్ ఆరోగ్య సమస్యను పరిగణనలోకి తీసుకుని ఆరు వారాల పాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో పాటు మధ్యంతర బెయిల్‌కు తగిన షరతులను న్యాయస్థానం విధించింది.అంతకుముందు కింది కోర్టులో దర్శన్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ తిరస్కరించింది కోర్టు. అనంతరం దర్శన్ తరపు న్యాయవాది సీవీ నగేష్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దర్శన్ ఆరోగ్య సమస్య బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టులో అభ్యర్థించారు. దర్శన్‌కి తీవ్రమైన వెన్నునొప్పి ఉంది.. అలాగే శస్త్రచికిత్స అవసరం. చికిత్స ఆలస్యమైతే పక్షవాతం వస్తుందేమోనని అనుమానం ఉందని డాక్టర్ ఇచ్చిన నివేదికను దర్శన్ తరపు న్యాయవాది కోర్టుకు సమర్పించారు. దర్శన్ ఆరోగ్య సమస్యలపై నివేదిక ఇచ్చేందుకు మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రసన్నకుమార్ కోర్టు ముందు వాదించారు. అలాగే ఇప్పుడు సమర్పించిన డాక్టర్ రిపోర్టులో దర్శన్‌కు చేయాల్సిన సర్జరీ, కోలుకోవడానికి పట్టే సమయం సరిగ్గా లేదని వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న జస్టిస్ విశ్వేశ్వర్ భట్ ఇప్పుడు 'విచారణలో ఉన్న ఖైదీకి వైద్యం చేయించుకునే హక్కు ఉందని' అని పేర్కొంటూ షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు. అయితే ఇది ఆరు వారాల మధ్యంతర బెయిల్.

# వడ్లు వర్షార్పణం..



కేసముద్రం, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):

ఆగమనిషి రైతు ఆరుగాలం శ్రమించి పంటను పండించిన రైతులను వర్షం నిండా ముంచింది. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో అమ్ముకోవడానికి తీసుకొచ్చిన వడ్లు బుధవారం నాడు మధ్యాహ్నం ఒక్కసారిగా వర్షం కురవడంతో వడ్లు తడిసి ముద్దయ్యాయి. దీంతో రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకి కొనుగోలు చేయాలని విలపిస్తున్నారు.

## అనుమతి లేకుండా దీపావళి పండుగ పురస్కరించుకొని బాణ సంచాలు విక్రయించరాదు.

-రాయపర్తి ఎస్ఐ శ్రావణ్ కుమార్.



రాయపర్తి మండల దుకాణా దారులు అనుమతి లేకుండా బోనసంచాలు విక్రయించ రాదని రాయపర్తి ఎస్ఐ శ్రావణ్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం దీపావళి పండుగను పురస్కరించుకొని రాయపర్తి మండల ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని దుకాణా దారులు ఎవరూ కూడా అనుమతి లేకుండా బాణాసంచా విక్రయించరాదు.అనుమతి గల దుకాణదారులు చట్టంలో పేర్కొన్న విధంగా ఫైరు మరియు సంబంధిత శాఖల అన్ని రకాల అనుమతులు తీసుకోవాలి.అనుమతి లో పేర్కొన్న విధంగా అన్ని రకాల ఫైర్ సేఫ్టీ పద్ధతులు , పరికరాలు ఉండేవిధంగా చూసుకోవాలి.ఎవరైనా దుకాణదారులు అనుమతి లేకుండా బాణాసంచా నిలువచేసిన లేదా విక్రయించిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకోబడును.బాణాసంచా నిలువ మరియు అనుమతి లేకుండా అమ్మేవారి వివరాలు ఉంటే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరు.

## మహీంద్రా తో అత్యధిక దిగుబడులు...

కేసముద్రం ,అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):



మహీంద్రా అగ్రి సొల్యూషన్ కంపెనీ సీడుతో అత్యధిక దిగుబడి సాధించవచ్చు అని కంపెనీ టెరిటరీ మేనేజర్ రవితేజ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని నారాయణపురం శివారు సపావట్ తండాలో కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక రకాలు అయిన మహీంద్రా సౌభాగ్య గోల్డ్ రకం అత్యధిక దిగుబడితోపాటు గింజ నాణ్యత వస్తుందన్నారు. పంట వ్యవధి 130 నుండి 135 రోజుల మధ్య ఉంటుందన్నారు గ్రామంలో మహేంద్ర సౌభాగ్య గోల్డ్ రకం సేద్యం చేసి అత్యధిక దిగుబడి సాధించిన రైతు సపవట్ హేమును కంపెనీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ అయ్యప్ప ఎంటర్ప్రైజెస్ ఓలం సందీప్ ,ఎండీఓ బైరబోయిన అశోక్, రైతులు వీరన్న , మంగు, నిమ్మ, మహేష్, గ్రామంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధన కోసం టీయుడబ్ల్యూజే ఐజేయు ముందుండిపోరాడుతుంది





-జర్నలిస్టుల సంక్షేమమే టి యు డబ్ల్యు జే (ఐ జే యు) లక్ష్యం

-జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్

కేసముద్రం, అక్టోబర్ 30:(ప్రజాజ్యోతి):

రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించడంతోపాటు హక్కుల సాధన కోసం టీయుడబ్ల్యూజే ఐజేయు ముందుండి పోరాడుతుందని జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, రాష్ట్ర జర్నలిస్టు హౌస్ సైట్స్, వెల్ఫేర్ కమిటీ మెంబర్ బండి సంపత్ కుమార్ అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలోని గణపతి ఫంక్షన్ హాల్ లో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వర్కింగ్ జర్నలిస్టుల నుండి ఇండ్ల స్థలాలు ఇండ్ల మంజూరు కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం టి యు డబ్ల్యు జే ఐ జే యు చేస్తున్న కృషిని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మండల స్థాయిలో, గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న విలేకరులకు ఐజేయు కృషి వల్లనే అక్రిడేషన్ కార్డులు, బస్సు పాసులు లభించాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, టి యు డబ్ల్యు జే ఐ జేయు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని చెప్పారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచార ప్రసార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనంలో వర్కింగ్ జర్నలిస్టులకు తీపి కబురు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జర్నలిస్ట్ వెల్ఫేర్, హౌజ్ సైట్స్ కమిటీ సభ్యుడిగా నియమితుడైన బండి సంపత్ కుమార్ ను, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిత్తనూరి శ్రీనివాస్, గాడి పల్లి శ్రీహరి లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గంగసిరి రవి, జిల్లా ఉపాధ్యక్షులు రావూరి ప్రశాంత్, మండలానికి చెందిన వివిధ పత్రికల విలేకరులువేల్పుల రాజేశ్ యాదవ్, దూదికట్ల రామాచారి,బండారు మధు, పిన్ని రాము, శాగంటి శ్రీనివాస్, మారపాక జగన్,చెలమల్ల కిరణ్ ,తాదూరి ఉమేష్ శర్మ ,చెలమల్ల బాలకృష్ణ , గంధసిరియకాంబ్రం,కందుకూరి రాజు చారి, మంద విక్రమ్, బోడ ప్రశాంత్, మిట్టగడుపుల మహేందర్, ఎర్నం శ్రీరాములు , సతీష్ ,తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పట్ల సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

కొడకండ్ల /జనగామ, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) :

నవంబర్ 6 నుండి 18 వరకు ప్రభుత్వం నిర్వహించనున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పట్ల ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కోల చంద్రమోహన్ మాట్లాడుతూ మండలంలోని 8243 ఇండ్లలోని కుటుంబాలకు సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. 70 ప్రశ్నలతో కూడిన సమగ్ర సమాచారంతో సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. 150 ఇండ్లకు ఒక ఎన్యూమరేటర్, 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ లను నియమించినట్లు తెలిపారు. ఈ సర్వే కార్యక్రమానికి 59 మంది ఎన్యూమరేటర్లు, 6గురు సూపర్వైజర్లు, 52 మంది రిజర్వుడు ఎన్యుమరేటర్లు, 09 మంది రిజర్వుడు సూపర్వైజర్లను నియమించినట్లు తెలిపారు. ఈ సర్వేకు ఇద్దరు క్లస్టర్ ఆఫీసర్లు పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. క్లస్టర్ ఆఫీసర్లుగా తహసిల్దార్ కోలా చంద్రమోహన్, ఎంపీడీవో పరవస్తు శేషాద్రి సూరి పర్యవేక్షిస్తారని తెలిపారు. సర్వే అనంతరం నవంబర్ 19 నుండి 26 వరకు డాటా ఎంట్రీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.



# టాటా మ్యాజిక్ బోల్తా.. ప్రయాణికులకు గాయాలు

ఆత్మకూరు, అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి):

జాతీయ రహదారిపై టాటా మ్యాజిక్ బోల్తా పడి ప్రయాణికులకు గాయాలైన సంఘటన ఆత్మకూరు శివారు లో దర్గా వద్ద జరిగింది. హనుమకొండ - ములుగు జాతీయ రహదారిపై బుధవారం టాటా మ్యాజిక్ బోల్తా పడిన ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న 8 మందికి గాయాలయ్యాయి. ములుగు జిల్లా కమలాపురం కు చెందిన టాటా మ్యాజిక్ డ్రైవర్ లక్ష్మణ్ ములుగు రోడ్డు వద్ద ప్రయాణికులను ఎక్కించుకొని ములుగు వైపు వెళుతున్నాడు. ఆత్మకూరు శివారులో దర్గా సమీపంలో జాతీయ రహదారి పై ఎదురుగా లారీ ని ఓవర్ టెక్ చేస్తూ వస్తున్న టూ వీలర్ (ఎక్సెల్) ను తప్పించ బోయాడు. ఆటో అదుపు తప్పింది. టాటా మ్యాజిక్ ఎదురుగా వస్తున్న టూ వీలర్ నడుపుతున్న అంబాల గ్రామానికి చెందిన గుమ్మడి రాజ కొమురయ్య ను ఢీ కొట్టి బోల్తా పడింది. రెండు పల్టీలు కొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న వారికి తీవ్ర గాయాలు అయ్యాయి. టూ వీలర్ నడుపుతున్న రాజ కొమురయ్య కాలు విరిగి నుజ్జునుజ్జు అయ్యి, గాయాలయ్యాయి. ఆటోలో ప్రయాణిస్తున్న కమలాపురం కు చెందిన ఆటో డ్రైవర్ ఏనుగు లక్ష్మణ్, మిర్యాల ,లావణ్య, బండారి మౌనిక, స్వామికి తీవ్ర గాయాలయ్యాయి. మరో నలుగురు ప్రశాంత్, క్రాంతి, నాగమల్లు, రాధ, సారంగం లకు స్వల్ప గాయాలైనాయి. గాయాలైన వారిని 108 అంబులెన్సు లో ఎంజియం తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# ఛాంబర్ అభివృద్ధికి సంపూర్ణంగా సహకరిస్తాం

**-నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి భరోసా**

**-అధ్యక్షునిగా ఎన్నికైన సురేష్ కు సన్మానం**

తొర్రూరు, అక్టోబర్ 30 ( ప్రజా జ్యోతి )

తొర్రూరు చాంబర్ ఆఫ్ కామర్స్ తో పాటు వ్యాపారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి లు భరోసా ఇచ్చారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ తొర్రూరుకు మూడు రోజుల క్రితం నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షునిగా మచ్చ సురేష్, ప్రధాన కార్యదర్శి తల్లాడి హీరాదర్, కోశాధికారి చిదురాల శ్రీనివాస్ ఘన విజయం సాధించగా వారిని అభినందించారు. మచ్చ సురేష్ తో పాటు కార్యవర్గ ప్రతినిధులు బుధవారం మర్యాదపూర్వకంగా హైదరాబాదులో ఎమ్మెల్యేతో పాటు ఝాన్సీ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మచ్చ సురేష్ ను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మాట్లాడుతూ ఛాంబర్ ను మరింత అభివృద్ధి చేసేందుకు ఎల్లవేళలా అండదండలు అందిస్తామని తొర్రూరులో వ్యాపార రంగం ఇంకా అభివృద్ధి చెందాల్సిన అవశ్యకత ఉందని చెప్పారు. వ్యాపారుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మచ్చ లక్ష్మయ్య, తోట శ్రీనివాస్, రేపూరి శ్రీనివాస్, వనమాల ప్రకాష్, మినకంటి శ్రీనివాస్, మద్ది భాస్కర్ తదితరులు ఉన్నారు.

# శివుడికి ఇత్తడి తొడుగులు సమర్పణ



నరసింహులపేట అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి)

నరసింహుల పేట మండల కేంద్రంలోని శివాలయంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి భక్తులు ఎంత భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తూ వారి యొక్క కోర్కెలను తీర్చే రాజరాజేశ్వరి కి ఇత్తడి తొడుగు సమర్పించడం జరిగింది. ఆ యొక్క ఇత్తడి తొడుగులను శివాలయం పూజారి దేవేంద్ర శర్మ ఆధ్వర్యంలో శివలింగానికి అలంకరించడం జరిగింది. ఈ సందర్భంగా పూజారి తెలిపిన వివరాల మేరకు స్థానిక గ్రామంలో భక్తులు పెద్దలు వారి యొక్క ఉదారతను చాటుకుని స్వామివారికి ఇత్తడి తొడుగుల కు సహకరించిన దాతలు గోగుల అభినవ్ రెడ్డి కుంభం దామోదర్ రెడ్డి బొల్లం మోహన్ రావు బొల్లం రమేష్ ఓలం యాదగిరి శిథిరాల మోహన్రావు వేముల నరసింహారెడ్డి దేవాలయ అర్చకులు దేవేందర్ శర్మ. లకు కృతజ్ఞతలు తెలిపి ఆశీర్వాదం అందించారు. అలాగే ఇత్తడి తొడుగులకు దాదాపుగా 80 వేల రూపాయలు దాతలు అందించినట్లు గా తెలిపారు.

# జర్నలిస్టులు సమాజానికి,ప్రజలకు జవాబుదారి తనంగా ఉండాలి



**-ప్రజా క్షేత్రంలో సమస్యలు వెలికితీయాలి**

**-వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ కు అండగా ఉంటా**

**-కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం**

వర్ధన్నపేట అక్టోబర్ 30(ప్రజా జ్యోతి) :

విలువలతో కూడిన జర్నలిజంతో, జర్నలిస్టులు సమాజానికి,ప్రజలకు జవాబుదారి తనంగా ఉండాలని కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు. బుధవారం వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజాన్ని ముందుకు తీసుకుపోవడంలో,ప్రజలను చైతన్యపరచాలనే సద్భావనతో నిష్కలమైన మనసుతో జర్నలిస్టులు అందరు ముందుకు రావడం అభినందనీయం అని అన్నారు.ఎవ్వరికి తలవంచక శక్తి యుక్తితో ప్రయాణం చేసినట్లయితే వాస్తవాలు చూసి, వాస్తవాలు తెలుసుకొని వాస్తవమైన వార్తలు రాస్తేనే ప్రజల్లో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఎవరో చెప్పిన అపోహలను నమ్మి వార్తలు రాయకుండా, ప్రత్యక్షంగా చూసినప్పుడు, తెలుసుకున్నప్పుడు, క్షేత్ర స్థాయిలో ప్రయాణం చేసి వాస్తవాలను వెలికి తీసి ఈ సమాజానికి అందించాల్సిన బృహత్తరమైన బాధ్యత జర్నలిస్టులపై ఉందన్నారు.ప్రజా క్షేత్రంలో మంచి అనిపించుకుంటే రాబోయే రోజుల్లో ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకొని కమిటీ నియమించుకోవడం శుభ పరిణామం అని,జర్నలిస్టులకు,ప్రెస్ క్లబ్ కు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ వుంటాయని హామీ ఇచ్చారు. ప్రతి జర్నలిస్ట్ అందరిని సమన్వయం చేసుకుంటూ ఐక్యతతో పని చేయాలని సూచించారు.అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులు ఈగ మల్లేశంను, అతిధులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ, కాంగ్రెస్ గిరిజన విభాగం రాష్ట్ర నాయకులు రాయపురం సాంబయ్య,మున్సిపల్ కౌన్సిలర్లు తుమ్మల రవీందర్,మంచాల రామకృష్ణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,బీజేపీ మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి, బీజేపీ పట్టణ అధ్యక్షులు పెద్దూరి రాజుకుమార్, జిల్లా నాయకులు కొండేటి సత్యం,బిఆర్ఎస్ నాయకులు సిలివేరు కుమారస్వామి,తుమ్మల యాకయ్య,కరిమిళ్ల సంపత్ రావు,ఎండీ రహీం,కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కర్ర మాలతి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ నాయకురాలు ఇల్లందుల ఎలీషా, తీగల సునీత,నాయకులు పోశాల వెంకన్న గౌడ్, నాంపల్లి రవి, గుజ్జ రవీందర్ రెడ్డి,మల్లు నాయక్,సీపీఐ మండల కార్యదర్శి ఆరెల్లి రవి,మండల సహాయ కార్యదర్శి సాతుపెల్లి భాస్కర్,మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్, మాదిగ జేఏసీ నాయకులు జన్ను రాములు, వల్లందాసు కుమార్, జక్కి శ్రీకాంత్,మారపాక ఎల్లయ్య, కంజర్ల మహేష్, పర్వతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముదురుకోల నాగరాజు, రఫీ ఎండీ, నాగుల రాజు, శ్రీకాంత్, చందన్, వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్,అధ్యక్షులు మల్లెపాక కుమార్, ఉపాధ్యక్షులు మునుకుంట్ల దేవేందర్, బుర్ర వెంకటరమణ,ట్రెజరర్ పిట్టల భాస్కర్,ప్రచార సమన్వయ కర్త పసునూరి మురళి, ముఖ్య సలహాదారు బిర్రు కరుణాకర్,కార్యవర్గ సభ్యులు కత్తి వేణు కుమార్,గడ్డం నాగరాజు, గడ్డం రాజేందర్, ఆళ్ల రాజ కొమురయ్య,అనిల్ సట్ల,నరేందర్, తదితరులు పాల్గొన్నారు...

# మంత్రి పొంగులేటి ని కలిసిన వర్ధన్నపేట కాంగ్రెస్ నాయకులు



వర్ధన్నపేట అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి ):

హైద్రాబాద్ సచివాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఆధ్వర్యములో మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి చోటో బాయ్, వరంగల్ ఎస్సీ విభాగం అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట సీనియర్ నాయకులు ఎండి వలిపాషా,ల్యాబర్తి మాజీ ఎంపీటీసీ సురారావు నిరంజన్,వర్ధన్నపేట ఎస్సీ విభాగం మండల అధికార ప్రతినిధి కంధికా ఏళ్లస్వామి,ఎస్సీ సెల్ మండల నాయకులు దుప్పెల్లి స్వామి లు రెవెన్యూ మంత్రి వరంగల్ జిల్లా ఇంఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి,శాలువాతో సన్మానిచడం జరగింది...

# గంగుల లక్ష్మీ నరసమ్మకు ఘన నివాళి.

**-బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి.**

రాయపర్తి మండలం అక్టోబర్ 30 ప్రజా జ్యోతి.

రాష్ట్ర మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాతృమూర్తి గంగుల లక్ష్మీ నరసమ్మ ఇటీవల మృతి చెందారు. బుధవారం మాతృ వియోగం తో బాధపడుతున్న మాజీ మంత్రి గంగుల కమలాకర్ ను కలిసి పరామర్శించడంతోపాటు లక్ష్మీ నరసమ్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పించిన గంగుల బాల్యమిత్రులు భారత రాష్ట్ర సమితి జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి శ్రీనివాసరావు, మన్మోహన్ రెడ్డి, నర్సారెడ్డి తదితరులు.



# నీటిలో దీపాలు...ఇల్లంతా అందం..



-తరుణీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నీటిలో దీపాలు వెలిగించిన గొల్లపల్లి బాలిక సంఘం అమ్మాయిలు



సంగెం,అక్టోబర్30(ప్రజాజ్యోతి): దీపావళి అంటే దీపాల వరుస అని అర్థం.దీపం దీప్తినిస్తుంది..చైతన్యాన్ని ప్రతిఫలిస్తుంది.మనదేశ సంస్కృతికి అద్దం పడుతుంది.దీపావళి రోజున సాయం సంధ్య వేళ నువ్వుల నూనెతో దీపాలు వెలిగించి దీపలక్ష్మీకి నమస్కరించుకుంటారు.అనంతరం దీపాలను తులసికోట వద్ద..వాకిట్లో ఉంచుతారు..పండుగనాడు మట్టిప్రమిదలను వాడటం ఆనవాయితీగా వస్తోంది.అయితే కాస్తంత క్రియేటివిటీ జోడించి మన ఇంట్లో దొరికే చిన్న చిన్న వస్తువులతో దీపాలు వెలిగించవచ్చు.కుందన్స్,రంగు రంగుల రాళ్లతో దీపాలను తయారు చేసి వాటిని నీటిలో ఉంచితే వచ్చే అందమే వేరు. అవి ఎలా తయారు చేసుకోవాలో బుధవారం రోజున సంగెం మండలంలోని (మొండ్రాయి)గొల్లపల్లి గ్రామంలో తరుణీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మమత రఘువీర్ సూచనలతో బాలిక సంఘం అమ్మాయిలు నీళ్ల తోటి దీపాలు వెలిగించారు.ఈ కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ రణధీర్,మొండ్రాయి క్లస్టర్ కో-ఆర్డినేటర్ భవాని,వాలంటరీ మంజులా,బాలిక సంఘం అమ్మాయిలు తదితరులు పాల్గొన్నారు

## కోడి పందాల స్థావరాలపై పోలీసుల దాడి

-నలుగురిపై కేసు నమోదు

భూపాలపల్లి బ్యూరో అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి)

మహదేవపూర్ మండలంలోని రాపల్లికోట గ్రామంలో కొందరు వ్యక్తులు కోడి పందాలు ఆడుతున్నారనే సమాచారంతో ఎస్సై పవన్ కుమార్ తన సిబ్బందితో వెళ్ళగా రాపల్లికోట గ్రామ శివారులో కొందరు వ్యక్తులు కోడి పందాలు ఆడుతూ కనిపించారు. పోలీసులను చూసి పారిపోతుండగా వారిలో 4 వ్యక్తులను పట్టుకొని వారి దగ్గర నుండి 2,510/- రూపాయలు మరియు 2 కోళ్ళు,2 కోడి కత్తులు స్వాధీనం చేసుకొని నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

## హుస్నాబాద్ నియోజకవర్గ ఎరుకల ప్రజా సమితి అధ్యక్షుడిగా అంగిడి కుమార్



భీమదేవరపల్లి అక్టోబర్ 30 ప్రజా జ్యోతి

తెలంగాణ ఎరుకల ప్రజాసమితి హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడిగా మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన అంగిడి కుమార్ నియమితులయ్యారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన తెలంగాణ ఎరుకల ప్రజాసమితి సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కేంసారపు తిరుపతి నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అంగిడి కుమార్ మాట్లాడుతూ ఎరుకల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఎరుకల ప్రజాసమితి ఉపాధ్యక్షుడు ఉండాడి అంజయ్య, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు తిరుపతి సంపత్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు లోకిని పోచయ్య కి కృతజ్ఞతలు తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

లింగాల గణపురం, అక్టోబర్, 30(ప్రజాజ్యోతి)::-



లింగాల ఘనపురం మండలం పటేల్ గూడెం, లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ షేక్ బాషా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోళ్లు జరగాలి అని ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోళ్లు జరగాలని ఏ కేంద్రం లోను ఎలాంటి సమస్య రాకూడదని అధికారులకి ఆదేశించారు. తేమ శాతాన్ని సరిగ్గా నిర్ధారించాలని, అన్ని కేంద్రలలో మెడికల్ కిట్స్ అందుబాటులో ఉండాలన్నారు.రైతులకి ఏమైనా అనారోగ్య సమస్య లు వస్తే వెంటనే స్పందించి తగు టాబ్లెట్ ఇవ్వాలన్నారు.కొనుగోలు కేంద్రాలలో సమస్య లు ఏమైనా ఎదురైతే తమ దృష్టి కి తీసుకవస్తే తప్పకుండ పరిష్కరిస్తామని అక్కడ ఉన్న రైతులకు కలెక్టర్ తెలిపారు.ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలను,కొనుగోలు, చెల్లింపులకు, గన్ని సంచులకు సంబందించిన వివరాలని, రిజిస్టర్ లను, ఆన్లైన్ ప్రక్రియ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

భూపాలపల్లి బ్యూరో అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి)



మహాదేవపూర్ మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి శంకరయ్య చేతుల మీదగా వివిధ పాఠశాలలకు రెండో విడత ఉచిత పాఠ్య పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమంలో మండలములోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మండల విద్యాధికారి శంకరయ్య మాట్లడుతూ విద్య సామర్థ్యాలకు అనుగుణంగా పాఠ్య పుస్తకాలు తయారు చేయబడ్డాయని విద్యార్థులలో అభ్యాసన ఫలితాలు సాధించడంలో ఎంతో దోహదపడతాయని పిల్లల్లో చదవడం రాయడం అవగాహన చేసుకోవడం లాంటి నైపుణ్యాలను సాధించేందుకు కృషి చేయాలని విద్యార్థుల హాజరు శాతం పెంపొందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు తెలంగాణ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు మండల వనరుల కేంద్రము సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నమోదు పక్కాగా నమోదు చేయాలి

రఘునాథ్ పల్లి, అక్టోబర్ 30( ప్రజాజ్యోతి)



రఘునాథపల్లి మండలంలోని పాఠశాలల్లో (ప్రభుత్వ - ప్రైవేట్) చదువుతున్న విద్యార్థుల వివరాలు ప్రతి అంశాన్ని పక్కాగా యుడైస్ ప్లాస్ లో నమోదు చేయాలని ఏ ఎస్ ఓ శ్రీకాంత్ రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని.సేయింట్ ఆల్ఫోన్స్,సేయింట్ మేరీ,మోడల్ స్కూల్ సరస్వతి శిశుమందిర్,జాఫర్ గూడెం, ఖిలాషాపూర్ పాఠశాలలను సందర్శించి ఆన్ లైన్ లో యు డి సి, ఏ పీ ఏ ఏ ఆర్ ద్వారా విద్యార్థుల వివరాలు ఖచ్చితమైన అంశాలతో కూడిన సమాచారాన్ని అందించడం ద్వారా విద్యార్థులకు భవిష్యత్తులో ఎలాంటి ఆటంకాలు ఉండకుండా సమాచారం క్లుప్తంగా నిక్షిప్తమై ఉండటమే కాకుండా మనకు కావాల్సిన సమయంలో తొందరగా క్రోడీకరించుకునే అవకాశం ఉంటుందని సూచించారు. ఏపీ ఏ ఏ ఆర్ ద్వారా త్వరలో విద్యార్థులకు 12అంకెల గల గుర్తింపు నెంబర్ రావడంతో తన విద్యా పూర్తయ్యే వరకు అదే నెంబర్ మీద విద్యార్థి చదువును కొనసాగించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఏ ఎస్ ఓ సందర్శన అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్స్%ఉ% ప్రిన్సిపాల్స్ మరియు ఎంఐఎస్ సమ్మయ్య, సి ఆర్ పి -కనకయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు..

# ప్రార్థించేపెదాలకన్నా సాయం చేసే చేతులు మిన్న

**టేకుమట్లఅక్టోబర్30ప్రజాజ్యోతిన్యూస్**

మీసాయమేనాబిడ్డను రక్షిస్తుందంటూ ఓ తండ్రి తన మనోవేదనను వ్యక్తం చేస్తున్నాడు. వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాల పల్లిజిల్లా టేకుమట్ల మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన దండ్రే రమేష్ మండల కేంద్రంలో ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. దండ్రే రమేష్ కవిత దంపతులచిన్న కూతురు మహాలక్ష్మి చిట్యాల మండలంలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో 7వతరగతి చదువుతుంది. గత ఆగస్టునెల నుండిజాండీస్ వ్యాధితో బాధపడుతుంది. ఈ క్రమంలో హనుమకొండలోని ఓ ప్రవేట్ లో హాస్పిటల్ వారం రోజుల పాటు చికిత్స తీసుకున్నానంతరం కాస్తజాండీస్ తగ్గిందని హాస్పటల్ బృందం తెలుపగా డిశ్చార్జ్ అయ్యారు. అనంతరం తల్లిదండ్రుల పర్యవేక్షణలో కొన్ని రోజుల పాటుఇంటి వద్దనే ఉండగా, తదనంతరం అనారోగ్యంతో ఇబ్బంది పడుతుండగా హైదరాబాద్ రెయిన్బో హాస్పిటల్ బంజారాకు తీసుకు వెళ్లారు. రెయిన్బో హాస్పిటల్ వైద్య బృందం మహాలక్ష్మిని పరీక్షించి డికాంపెన్సటేడ్ లివర్ డిసీస్ కి గురైనట్లు తెలిపారు. కాగా ప్రస్తుతం కోమాలో చావు బ్రతుకుల మధ్యలో కొట్టు మిట్టాడుతుందని, వైద్యం కోసం 22లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందన్న




విషయాన్ని హాస్పటల్ వాళ్ళు తెలియ జేసినట్లు పేర్కొన్నారు. ఇలాంటి దిక్కుతోచని సమయంలో ఆర్థిక సాయం కోసం ఎదురు చూస్తూ, తమ బిడ్డని రక్షించండి అంటూ ప్రాధేయ పడుతున్నారు సహాయం చేయవలసిన దాతలు 9701329434 లేదా 9849639691 నంబర్లకు ఫోన్ పేగాని గూగుల్ పేగాని చేయ వలసిందిగా ప్రార్థిస్తున్నారు.

# రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**- మంత్రి కొండా సురేఖ**

**వరంగల్ సిటీ, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):**

మనిషిలో అలుముకున్న అజ్ఞానాంధకారాలు తొలగినప్పుడే జ్ఞాన జ్యోతులు ప్రకాశిస్తాయని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారు. దీపావళి పండుగ (అక్టోబర్ 31) ను పురస్కరించుకుని మంత్రి సురేఖ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ భారతీయ సంస్కృతికి ప్రతిబింబమని, హిందువులకు అత్యంత పవిత్రమైన పండుగ అని మంత్రి అన్నారు. చీకటిని వెలుగు పారద్రోలినట్టే ఎన్నటికైనా అధర్మం పై ధర్మం విజయం సాధిస్తుందని దీపావళి పండుగ తెలియజేస్తుందని మంత్రి సురేఖ అన్నారు. దీపావళి రోజున వెలిగించే దీపాలు మనిషిలో జ్ఞానచైతన్యాన్ని పెంపొందించాలని మంత్రి ఆకాంక్షించారు. వెలుగులు పంచే దీపావళి పండుగను పర్యావరణహితంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బాణసంచా కాల్చే సమయంలో ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో సుఖ



సంతోషాలను, సకల శుభాలను తీసుకురావాలని మంత్రి సురేఖ ప్రార్థించారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు నిష్టతో అడుగులు వేస్తున్నదని మంత్రి స్పష్టం చేశారు.

# రైతులు పండించిన పంటను ఐకెపి సెంటర్ లోనే ధాన్యం విక్రయించాలి

**రఘునాథ్ పల్లి,అక్టోబర్ 30 ( ప్రజాజ్యోతి)**

రైతులు పండించిన పంట ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పండిన పంట ఐకెపి కేంద్రాలలో విక్రయించాలని దళారులను ఆశ్రయించి మోసపోవద్దని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అన్నారు బుధవారం కోమళ్ల గ్రామంలో ఐకేపీ సెంటర్ ను పలువురు డైరెక్టర్ తో కలిసి ప్రారంభించారు తదనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వైస్ చైర్మన్ నర్సింహులు మాట్లాడుతూ ఏ వన్ గ్రేడ్ కు 2320=00 మరియు సాధారణ రకం 2300=00,సన్నరకం వడ్లకు 500 బోనస్ గా ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. వడ్లలో తాలు లేకుండా,తేమ శాతం 17 లోపు ఉండేవిదంగా రైతులు చూసుకోవాలని తెలిపారు.గన్ని సంచులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బంద కుమార్,నీలం మోహన్,శ్రీలత రెడ్డి, ఎమ్మార్వో మోహిసిన్,మాజీ



ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్,మండల అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, స్పెషల్ ఆఫీసర్,మాజీ సర్పంచులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,ఏపీఎం సారయ్య,సీసీ రీనావతి,గ్రామనాయకులు, రైతులు,మహిళా సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోరుతూ ఎంపీడీవో కు వినతి పత్రం అందించిన కార్యదర్శులు

**కొడకండ్ల / జనగామ, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) :**



పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ పిలుపుమేరకు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు బుధవారం ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఔట్సోర్సింగ్ పంచాయతీ సెక్రటరీలను జూనియర్ పంచాయతీ సెక్రటరీ లుగా మార్చాలని, జూనియర్ పంచాయతీ సెక్రటరీల ప్రొబేషనరీ పీరియడ్ నాలుగు సంవత్సరముల కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలని, ఐఎఫ్ఎంఎస్ పెండింగ్ చెక్కులను క్లియర్ చేయాలని తదితర సమస్యల పరిష్కారాన్ని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శుల అధ్యక్షుడు మధు, జనరల్ సెక్రటరీ అభిలాష్, జిల్లా సెక్రటరీ సోమేశ్, శ్రీనివాస్, సందీప్, ఉపేందర్, వంశీధర్, కోట బయన్న, స్వరూప, కోమలత, నాగమణి, రత్నమాల, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఆర్డీఓ..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 30, ప్రజా జ్యోతి.**

హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ను హనుమకొండ ఆర్డీఓగా బాధ్యతలు స్వీకరించిన రాథోడ్ రమేష్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ చాంబర్ లో కలెక్టర్ ప్రావీణ్య ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్డీఓ మొక్కను అందజేశారు. అదేవిధంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిని ఆర్డీఓ రాథోడ్ రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ కు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఇతర అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు హనుమ కొండలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీఓగా రాథోడ్ రమేష్ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన ఆర్డీఓకు కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# శారదా విద్యాలయంలో హరిత దీపావళి




**పరకాల, అక్టోబర్ 30, ప్రజా జ్యోతి.**

పరకాల పట్టణములోని శారదా విద్యాలయంలో ముందస్తు దీపావళి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మార్క సత్యనారాయణ పాల్గొని పచ్చని చెట్లు, ప్రకృతి మధ్య "హరిత లక్ష్మి దేవీకి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణునితో కలిసి సత్యభామ నరకాసురుణ్ణి వధించిందని మంచి, చెడు మీద సాధించిన విజయానికి చిహ్నంగా అందరూ దీపాలు వెలిగించి పండగ చేసుకున్నారని అదే దీపావళి పండగ అయిందన్నారు. దీపావళి రోజున మనం టపాసులు పేల్చి వాతావరణాన్ని కలుషితం చేయకుండా ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలి అన్నారు. విద్యార్థులతో కలసి ఆయన పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయు పాల్గొన్నారు.

# దీపావళి పర్వదిన శుభాకాంక్షలు..

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 30, ప్రజా జ్యోతి.**

హనుమకొండ జిల్లా ప్రజలకు దీపావళి పర్వదిన శుభాకాంక్షలను హనుమ కొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య బుధవారం ఒక ప్రకటనలో తెలియ జేశారు. దీపావళి పర్వదినాన్ని కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జిల్లా ప్రజలు



నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. జీవితాల్లో చీకట్లు తొలగిపోయి వెలుగులు నిండాలని, అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## మద్యం సేవించి వాహనాలను నడపరాదు

**– ఎస్సై మురళీధర్ రాజ్**



**కేసముద్రం, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి ):**



మద్యం సేవించి వాహనాలను నడపరాదని ఎస్సై మురళీధర్ రాజ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం రాత్రి ఎస్ఐ మురళీధర్ రాజ్ డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలను నడపడం చట్టరీత్యా నేరమని మద్యం సేవించి వాహనాలను నడపడం వలన ముందు వచ్చే వాహనాలకు కూడా హాని జరిగే అవకాశం ఉందన్నారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి సరైన పత్రాలతో వాహనాలను నడపాలని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## అంకిత భావంతో పని చేసి పోలీస్ గౌరవాన్ని కాపాడాలి

**–వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్**



**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, అక్టోబర్ 29 ( ప్రజాజ్యోతి ) :**



వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ ఇన్స్పెక్షన్ లో భాగంగా స్టేషన్ ఘనపూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ కానిస్టేబుల్ ల కిట్ బాక్స్ లను, పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పోలీస్ స్టేషన్ సిబ్బందికి తగు సూచనలను చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే వారిపట్ల మర్యాదగా ప్రవర్తించాలని, అంకిత భావంతో పని చేసి పోలీస్ గౌరవాన్ని కాపాడాలని, ఫిర్యాదిదారులకు తగు న్యాయం చేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ ఏసీపీ భీమ్ శర్మ , సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణు, ఎస్సై లు వినయ్ కుమార్, రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**-జడ్పీ సీఈవో విద్యాలత**

**భీమదేవరపల్లి అక్టోబర్ 30 ప్రజా జ్యోతి**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వే ప్రక్రియలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని హనుమకొండ జడ్పీ సీఈవో విద్యాలత పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గట్ల నర్సింగాపూర్ రైతు వేదికలో సర్వే నిర్వహణలో మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పి సీఈవో విద్యాలత ముఖ్య అతిథిగా హాజరై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సర్వే నిర్వహణపై దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో మాట్లాడుతూ నవంబర్ 6 నుంచి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టబోతున్నట్లు తెలిపారు. సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లకు (జనాభా గణనను తీసుకోవడానికి నియమించబడిన వ్యక్తి) శిక్షణ అందించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కుటుంబ సర్వేను చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతి కుటుంబం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులాల వారీగా సర్వేలో వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ఈ సర్వే ను మండల స్థాయిలో ఎంపీడీవో, ఎంపీవో, ఎంపీఎస్ఓ పర్యవేక్షిస్తారని అన్నారు. గ్రామంలోని 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్ ను నియమించినట్లు తెలిపారు. ఆరుగురు ఎన్యూమరేటర్లకు ఒక సూపర్వైజర్ ను నియమించినట్లు తెలిపారు. కుటుంబ సర్వేను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సమాచారాన్ని నింపాల్సి ఉంటుందని, ఆధార్ కార్డు ప్రకారం కచ్చితంగా వివరాలు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ శ్రీనివాస్, ఎంపీడీవో వీరేశం, ఎంపీఓ నాగరాజు, ఎంపీఎస్ఓ రాజ్ కుమార్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు రైస్ మిల్లర్లు సహకరించాలి..






**-రైతులకు సమస్యలు 24 గంటలో అధికారులు పరిష్కరించాలి.**

**-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 30, ప్రజా జ్యోతి.**

ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జిల్లాలో కొనసాగుతున్న దాన్యం కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, డిఆర్డిఏ, అధికారులు, రైస్ మిలర్లతో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జీవో 27 ప్రకారం 10% బ్యాంకు గ్యారంటీ, లేదంటే సెక్యూరిటీ డిపాజిట్ ను సమర్పించినట్లయితే ధాన్యాన్ని కేటాయిస్తామని పేర్కొన్నారు. దాన్యం కొనుగోలు ప్రక్రియలో ఒక్కో రైసు మిల్లులకు ఒక్కో వ్యవసాయ విస్తరణ అధికారిని నియమించడం జరుగుతుందన్నారు. వారం రోజుల లోపు బ్యాంకు లేదా సెక్యూరిటీ డిపాజిట్ ను రైస్ మిల్లర్లు సమర్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు. సన్న, దొడ్డు రకం ధాన్యాల లోడులను వేరువేరుగా రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే 24 గంటల్లోగా అధికారులు పరిష్కరించాలన్నారు. నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియను చేపట్టాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్డిఓ నాగ పద్మజ, జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బీసీ కమిషన్ బృందం పర్యటనకు ఏర్పాట్లను సిద్ధం చేయాలి.

**-అధికారులతో సమన్వయ సమావేశం.**

**-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 30, ప్రజా జ్యోతి.**



నవంబర్ 2వ తేదీన బీసీ కమిషన్ బృందం రానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఎన్ఐసీ హాల్ లో బీసీ కమిషన్ బృందం రాక నేపథ్యంలో ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్ , తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మి హాజరవుతున్నారని తెలిపారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషాపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం 2వ తేదీన హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కు బీసీ కమిషన్ బృందం రానుందని పేర్కొన్నారు. ఇందుకు ఉమ్మడి జిల్లాకు సంబంధించిన అధికారులు సమన్వయంతో సమావేశం సాగేందుకు కృషి చేయాలన్నారు. ఉమ్మడి జిల్లా నుండి ప్రజా ప్రతినిధులు, అన్ని కుల సంఘాల ప్రతినిధులు రానున్నారని అందుకు హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో సమన్వయంతో ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషాపై 2వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి ప్రజా ప్రతినిధులు, బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ కుల సంఘాల ప్రతినిధుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తారని పేర్కొన్నారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం సాయంత్రం 4:30 గంటలకు ప్రెస్ మీట్ లో కమిషన్ బృందం మాట్లాడతారని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి జి.రామ్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఎల్కతుర్తి, అక్టోబర్ 30(ప్రజా జ్యోతి):**

ఎల్కతుర్తి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ది ఎల్కతుర్తి విశాలా వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సంతాజి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్, సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్, వ్యవసాయ శాఖ ఏఓ రాజ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు అంబాల శ్రీకాంత్ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం రవీందర్ గౌడ్ మాట్లాడుతూ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల దగ్గర నుంచి ధాన్యం సేకరించి రైతులకు సకాలంలో డబ్బులు చెల్లిస్తున్నామని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా సహకార సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడంతో పాటు సన్న వడ్లకు 500 బోనస్ కల్పిస్తున్నామని తెలిపారు. ఈ




కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొక్క భాస్కర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీరాముల కృష్ణమూర్తి, సొసైటీ సీఈఓ తిరుపతి, నాయకులు గూడెం లింగయ్య, వెల్తురు లింగయ్య,తాళ్లపల్లి రంజిత్, వెల్తురి గణేష్, తాళ్లపల్లి దిలీప్,కొలగూరి రమేష్,గూడెం రాములు,గూడెం సురేందర్, వోల్లాల కుమార్, గూడెం వినయ్, జట్టి భరత్, పసుల బన్నీ,గాజుల చంద్రు,చిప్ప నాగరాజు, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత

- ఆసుపత్రిని 250 పడకల ఆసుపత్రిగా మార్చడం హర్షించదగ్గ విషయం
- నియోజకవర్గ అభివృద్ధిలో పొన్నం ప్రభాకర్ తనదైన ముద్ర
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి
- పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి పాలాభిషేకం

**ఎల్కతుర్తి, అక్టోబర్ 30(ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ నియోజకవర్గం లోని కేంద్రంలోని 100 పడకల హాస్పిటల్ ను 250 పడకల ఆస్పత్రిగా మారుస్తూ నిధులు కేటాయించడాన్ని హర్షిస్తూ ఎల్కతుర్తి మండల కేంద్రం బస్టాండ్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ శాసన సభ్యులు, రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో హుస్నాబాద్ లోని 100 పడుకల ఆసుపత్రిని 250 పడకల ఆసుపత్రిగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం చాలా హర్షించదగ్గ విషయమని హుస్నాబాద్ ఆసుపత్రి 100 పడకల నుండి 250 పడకల ఆసుపత్రి గా మార్చడానికి 82.00 కోట్ల రూపాయలను విడుదల చేసి దీపావళి కానుకగా హుస్నాబాద్ ప్రజలకు అందించారు అన్నారు. వైద్య సేవలకు దూర ప్రాంతాల నుండి వస్తున్న ప్రజలకు ప్రైవేట్ కార్పొరేట్ హాస్పటల్ దీటుగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో ప్రవేట్ కార్పొరేట్ హాస్పిటలకు వెళ్లకుండా హుస్నాబాద్ పట్టణంలోని అన్ని సౌకర్యాలతో మరో 150 పడకలను పెంచడం ఈ మేరకు రాష్ట్ర



హెల్త్, మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నిధులు విడుదల చేస్తూ పరిపాలన అనుమతులు జారీ చేయడం చాలా సంతోషకరం అన్నారు. పొన్నం ప్రభాకర్ గౌడ్ హుస్నాబాద్ శాసన సభ్యులుగా ఎన్నిక అయ్యాక హుస్నాబాద్ నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతుంది అన్నారు. హుస్నాబాద్ ఆసుపత్రి ని 250 పడకల ఆసుపత్రి గా మార్చడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకి అభివృద్ధి లక్ష్యంగా దూసుకుపోతున్నటువంటి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు సుకిన సంతాజి, మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, శనిగరపు స్వరూప వెంకటేష్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి,బావుపేట్ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని రవీందర్, పెంచికల్పేట గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, ఇందిరానగర్ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రమేష్, సీనియర్ నాయకులు, అక్తర్, డాక్టర్ రమేష్, మాజీ మండల యూత్ అధ్యక్షులు ఆంబాల స్వామి, సారయ్య, కామృద్ధిన్, డాక్టర్ ప్రభాకర్,ప్రకాష్, జగన్,యూత్ కాంగ్రెస్ నాయకులు గొడిశాల వినయ్,వెంకట్,సాహు తదితరులు పాల్గొన్నారు.

# ఎంజేపీ బాలికలకు అస్వస్తత.. హాస్పిటల్ తరలింపు..

**ఆత్మకూరు, అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి):**

ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ లోని కిట్స్ కాలేజీ నందు నిర్వహిస్తున్న పెద్దాపూర్ - మహాత్మా గాంధీ జ్యోతి భా పూలే పాఠశాలకు చెందిన పలువురు బాలికలు అస్వస్థతకు గురయ్యారు. బుధవారం పాఠశాలలో బాలికలు అస్వస్థతకు గురి కావటంతో స్కూల్ స్టాఫ్ ఆటోలో ఊరుగొండ లోని ప్రైవేట్ హాస్పిటల్ గాయత్రి క్లినిక్ కు తరలించారు. విషయం తెలుసుకొని పాఠశాల వద్దకు వెళ్లగా బాలికలను ఆటో లో తీసుకెళుతున్నారు. వాంతులు, విరేచనాలు, తీవ్ర జ్వరం, కడుపు నొప్పి తో బాధపడుతుంటే ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స నిమిత్తం తీసుకెళుతున్నట్లు స్టాఫ్ చెప్పారు. గాయత్రీ క్లినిక్ డాక్టర్ సంజయ్ వివరణ కోరగా.. బాలికలకు చికిత్స అందించినట్లు తెలిపారు. బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు ఇచ్చినట్లు తెలిపారు. రెండు రోజుల్లో తగ్గక పోతే బాలికలకు టెస్టులు చేయాల్సి ఉంటుందని చెప్పారు. వివరాలు అడగటానికి ప్రిన్సిపాల్ అనిత కు ఫోన్ చేయగా ఫోన్ లో అందుబాటులోకి రాలేదు.



# హాస్టల్ నుంచి తప్పించుకొని తిరుగుతున్న అబ్బాయిని తల్లికి అప్పగించిన పోలీసులు

**మొగుళ్లపల్లి ఆక్టోబర్ 30 ప్రజాజ్యోతి:**



ఈరోజు ఉదయం మొగుళ్ళపల్లి గ్రామంలో గుర్తు తెలియని అబ్బాయి తిరుగుతుండగా అనుమానం వచ్చి పి ఎల్ వి పారా వాలంటీర్ మంగళపల్లి శ్రీనివాస్ అబ్బాయిని స్థానిక పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ కి అప్పగించగా ఎస్సై బి అశోక్ ఆదేశాల మేరకు ఏఎస్ఐ వెంకటరత్నం అబ్బాయిని వివరాలు అడు గగా నా పేరు మాటూరి అక్షిత్ కుమార్ తండ్రి లేట్ విజయ్ వయస్సు 11 సంవత్సరాలు గ్రామం కొలనూరు మండలం ఓదెల జిల్లా పెద్దపెల్లి నేను జమ్మికుంట మండలం లోని విద్యోదయ హై స్కూల్ లో చదువుకుంటున్నానని తెలిపారు. నేను హాస్టల్ నుంచి తప్పించుకొని వచ్చానని తెలుపగా ఏ ఎస్ ఐ రత్నం పిల్లవాడు తల్లికి సమాచారం ఇవ్వగా అబ్బాయి తల్లి పోలీస్ స్టేషన్ కు రాగా అబ్బాయిని క్షేమంగా తల్లికి అప్పగించారు.

# కేదారేశ్వరవ్రతంసనాతనధర్మం ఆధారంగానేనోముకోవాలి



**టేకుమట్లఅక్టోబర్30 ప్రజాజ్యోతిన్యూస్**

ప్రఖండ విశ్వహిందూ పరిషత్మండల అధ్యక్షులు కదంరాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శినేరెళ్ల రామకృష్ణ గౌడ్, మాట్లాడుతూ దీపావళి పండుగను సనాతనధర్మం ఆధారంగానేనోమ్ము కోవాలని వాటిలోవాడే పూజా సామాగ్రి వస్తువులు ప్లాస్టిక్ రహితంగా ఉండే విధంగా చూసుకోవాలని విద్యుత్ దీపాలతో ఇంటి అలంకరణ చేసుకోవాలని సనాతన ధర్మంలో ఉండే పద్ధతిగా చాట, చిప్పలు, నోము దండలు దూది, వత్తులు పిండి ప్రమిదలు, ప్రకృతిలో దొరికే అటువంటి వివిధ రకాల పుష్పాలతో కేదారేశ్వర స్వామి నోమునోము కోవాలని సహజ సిద్ధమైన వాటిని ఉపయోగించడం ద్వారా వివిధ కులవృత్తుల వారుమేదరి,కుమ్మరి, పద్మశాలి,చేతిరుద్రం, అమ్మేవాళ్ళఎంతోమందికి వీధి వ్యాపారులకు పూల దుకాణాల వారికిఎంతో ఉపాధికలుగుతుందన్నారు. కాలుష్యనిక కారణము అయినటు వంటిపొగతోపెద్దపెద్ద శబ్దాలుచేసే బాణాసంచాలకు దూరంగా ఉండాలని ప్రకృతిని కాపాడుకోవాలనిఅన్నారు.

# ఆర్మీ జవాన్ కు రిమాండ్

**మొగుళ్లపల్లి అక్టోబర్ 30 ప్రజాజ్యోతి:**

మండలంలోని మెట్టుపల్లి గ్రామానికి చెందిన నేర్పటి రణధీర్ ఇండియన్ ఆర్మీ లో జవాన్ గా జమ్మూ కాశ్మీర్ లో విధులు నిర్వహిస్తున్నాడు. కాగా చిట్యాల మండలంలోని ఒక గ్రామానికి చెందిన అమ్మాయి నీ పెల్లి చేసుకుంటానని గత 3 సంవత్సరాలుగా నమ్మించి శారీరకంగా వాడుకుని మోసం చేసిన కేసులో సదరు వ్యక్తిని కోర్టుకి పంపి రిమాండ్ చేసినట్టు చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్ బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై బి అశోక్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారికుటుంబాన్నిపరామర్శించిన మాజీజడ్పీటిసిపులి

**టేకుమట్లఅక్టోబర్30 ప్రజాజ్యోతిన్యూస్**



మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన దంద్రరమేష్ కూతురు మహాలక్ష్మి తీవ్ర అనారోగ్యంతో హైదరాబాదులో నిరొయిన్బోచిల్డ్రన్ మెడికేర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న చిన్నారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన మాజీ జెడ్పీటిసిపులి తిరుప తిరెడ్డి. వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. వారి వెంటకాంగ్రెస్ పార్టీ నాయకులు కూరవెంకట్ రాజిరెడ్డి ఉన్నారు.

## ఇద్దరు వ్యక్తుల రిమాండ్

**భూపాలపల్లి బ్యూరో అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలానికి చెందిన మైనర్ బాలికను నమ్మించి తనతో తీసుకెళ్లిన వ్యక్తిని మరియు అతనికి సహరించిన వ్యకిని పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్ చేసినట్టు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. వివరల్లోకి వెళ్తే మహాదేవపూర్ మండలానికి చెందిన మైనర్ బాలిక హాస్టల్ కు వెళ్తానని ఇంట్లో నుండి ఈనెల 7 వ తేదీన వెళ్లినట్టు తెలిపారు. తల్లిదండ్రులకు స్కూల్ యజమాన్యం ఈనెల 11వ తేదీన ఫోన్ చేసి తమ కూతురు రాలేదని తెలుపగా అనుమానంతో అదే రోజు మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ లో బాలిక తల్లి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం రోజున మహాదేవపూర్ బస్టాండ్ ఆవరణంలో ఆ అమ్మాయి వేరే వ్యక్తితో కనిపించడంతో పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. మైనర్ బాలికను తీసుకువెళ్లడం చట్టరీత్యా నేరమైనందున పోలీసులు రాజశేఖర్ ను మరియు అతడికి సహకరించిన బాపును అరెస్టు చేసి బుధవారం రోజున కోర్టు ముందు ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలించినట్టు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

## ఫెర్టిలైజర్ షాపుల ఆకస్మిక తనిఖీ

**-మండల వ్యవసాయ అధికారి సుప్రజ్యోతి**



**భూపాలపల్లి బ్యూరో అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో బుధవారం రోజున పలు ఫెర్టిలైజర్ షాపులను వ్యవసాయ అధికారి సుప్రజ్యోతి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. షాపులలో లైసెన్స్, స్టాక్ రిజిస్టర్లు ,సేల్స్ రిజిస్టర్ ,బిల్ బుక్స్ పరిశీలించి డీలర్లు అందరూ స్టాక్ రిజిస్టర్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. రైతులకు బిల్స్ తప్పకుండా ఇవ్వాలనీ ఎరువులను ఎక్కువ ధరలకు రైతులకు అమ్మకూడదనీ మరియు ఇతర రాష్ట్రాలకు ఎటువంటి ఎరువులను కూడా సరఫరా చేయరాదనీ సీడ్స్ - ఫర్టిలైజర్ యాక్ట్ రూల్స్ ప్రకారం షాపులు నిర్వహించాలనీ అన్నారు. లేనిచో అటువంటి షాపుల పై తగిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి సుప్ర జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ధర్మేందర్ ,శరత్ లు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న వ్యక్తి:అరెస్టు రిమాండ్

**పాలకుర్తి అక్టోబర్ 30 ( ప్రజా జ్యోతి)**



మండల కేంద్రంలో ని జనగామ రోడ్డు కస్తూర్బా స్కూల్ బైపాస్ రోడ్డుకు ఎస్సై దూలం పవన్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం వెహికల్స్ తనిఖీ నిర్వహిస్తున్నారు. పాలకుర్తి నుండి జనగాం వైపు అపాచీ బైక్ టీస్ 08 6080 పై హనుమాన ఆస్పదంగా వెళ్తున్న వ్యక్తి పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నిస్తుండగా వెంటనే అతన్ని పట్టుకొని విచారించి అతని బండిపై ఉన్న బ్యాగును పరిశీలించగా పాలిథిన్ కవర్లో పది ప్యాకెట్లు సుమారు 22 కేజీల గంజాయి ఉన్నదని వెంటనే వ్యక్తిని అరెస్టు చేసి విచారించినట్లు సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం విలేకరుల సమావేశంలో సీఐ మహేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అతడు పైడా సురేష్ తండ్రి సుభ వయసు 30 సంవత్సరాలు ఒడిస్సా రాష్ట్రం గా విచారణలో తేలిందని అన్నారు.అతడు వారి గ్రామంలో వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవించేవాని మద్యం తాగడం గంజాయి తాగడం అలవాటు ఉండటంతో అతను త్వరగా డబ్బులు సంపాదించాలని భద్రాచలం కు చెందిన సోడా రవి వద్ద గత కొంతకాలంగా గంజాయి కొని అమ్మి వచ్చిన డబ్బులను తన జల్సా ల కు అలవాటు పడి ఎక్కువ డబ్బులు సంపాదించాలని రెండు రోజుల క్రితం భద్రాచలం వెళ్లి పది ప్యాకెట్ల గంజాయిని సుమారు 22 కేజీలు కొని ఒక తెలుపు సంచిలో కట్టుకొని హైదరాబాద్ తీసుకెళ్లి అమ్మదామని పాలకుర్తి నుండి వెళుతుండగా అతనిని పట్టుకొని కేసు నమోదు చేసమని, అతని నుండి ఒక టీవీఎస్ అపాచీ బైక్ 22 కేజీల గంజాయి స్వాధీనం చేసుకొన్నని,గంజాయి విలువ మార్కెట్లో సుమారు 5 లక్షల 50 వేలు ఉంటుందని అన్నారు. గంజాయి వాహనంతో రిమాండ్ కు తరలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పవన్ కుమార్,హెడ్ కానిస్టేబుల్ సోమిరెడ్డి, కానిస్టేబుల్స్ రాజకుమార్, శ్రవణ్, యాకయ్య, పాల్గొన్నారు.

## బాదం ప్రవీణ్ అను నేను.. అంటూ ప్రమాణ స్వీకారం చేసిన జిల్లా అధ్యక్షుడు





**- అంగరంగ వైభవంగా జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

ములుగు మండలం ఇంచర్ల గ్రామపరిధిలోగల ఎంఆర్ గార్డెన్ లో బుధవారం ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గంప నాగేందర్ హాజరై ములుగు జిల్లా నూతన రైస్ మిల్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ తో పాటు కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేపించి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నూతనంగా ఎన్నికైన ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కు తన సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని, ములుగు జిల్లా అసోసియేషన్ కు తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ప్రస్తుతం రాష్ట్రంలో రైస్ మిల్లర్ల పరిస్థితి అయోమయ వ్యవస్థలో ఉందని ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సరైన సమయంలో ప్రభుత్వానికి నిర్ణీత లక్ష్యాల మేరకు బియ్యాన్ని చేరవేస్తున్నామని తెలిపారు. అనంతరం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ..తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. రైస్ మిల్లర్స్ అధ్యక్షుడిగా జిల్లాలో ఉన్నటువంటి రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించడానికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా అధ్యక్షుడు తోట సంపత్ కుమార్,హన్మకొండ జిల్లా అధ్యక్షుడు జగన్ రావు,ములుగు జిల్లా మాజీ అధ్యక్షుడు కాక్రగడ్డ సతీష్ కుమార్,కమిటీ మెంబర్స్, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు,మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్,ములుగు జిల్లాలోని అన్ని మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## వీడియో జర్నలిస్ట్ రాజుకు ఘనంగా నివాళులర్పించిన జర్నలిస్టులు..





**హన్మకొండ, అక్టోబర్30(ప్రజా జ్యోతి):**

గత మూడు రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా హైదరాబాద్ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నిన్న మరణించిన సీనియర్ వీడియో జర్నలిస్ట్ కాగితోజు రాజ్ కుమార్ మృతి దేహానికి బుధవారం సాయంత్రం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టు కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. గత 22 సంవత్సరాలుగా వీడియో జర్నలిస్టు రాజు సేవలు ప్రతి ఒక్కరి మదిలో ఉంటాయని జర్నలిస్టులు గుర్తుచేసుకున్నారు. వీడియో జర్నలిస్ట్ రాజకుమార్ కుటుంబ సభ్యులకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ తరఫున తాము అండగా ఉంటామని ప్రెస్ క్లబ్ బాధ్యులు తెలిపారు.నివాళులు అర్పించిన వారిలో సీనియర్ జర్నలిస్టులు దాసరి కృష్ణారెడ్డి, బి.ఆర్ లెనిన్, తుమ్మ శ్రీధర్ రెడ్డి, వోల్లోల వెంకటరమణ, చిలుముల సుధాకర్, గద్దం రాజిరెడ్డి, బొక్క దయాసాగర్, తోట సుధాకర్, గాడిపల్లి మధు, నంబూద్రి, ప్రెస్ క్లబ్ కోశాధికారి అమర్, వైస్ ప్రెసిడెంట్ బోడిగే శ్రీనివాస్, ఈసీ మెంబర్ లు జనగాని ఆంజనేయులు, దొమ్మటి శ్రీకాంత్, విజయ్ రాజ్ , మంచాల రాజు తదితరులు హాజరయ్యారు

# ఫెయిల్ అయిన ట్రాన్స్ఫార్మర్లను డిపార్ట్మెంట్ వాహనంలోనే తరలించాలి

- వాహనాలకు జియో ట్యాగ్గింగ్ ఏర్పాటు చేయాలి
- విద్యుత్ ప్రమాదాలపై రైతులకు అవగాహన పెంచాలి
- 1912 టోల్ ఫ్రీ నెంబర్ ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి
- టీజీ ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి




**హన్మకొండ, అక్టోబర్ 30(ప్రజా జ్యోతి):**
ఫెయిల్ అయిన ట్రాన్స్ఫార్మర్లను డిపార్ట్మెంట్ వాహనంలోనే తరలించాలి అని టీజీ ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు.హన్మకొండ నక్కలగుట్టలోని టీజీ ఎన్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో బుధవారం సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి డైరెక్టర్లు, చీఫ్ జనరల్ మేనేజర్లు , నోడల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మలు ఫెయిల్ అయ్యినప్పుడు వాటిని రవాణా సౌకర్యం డిపార్ట్మెంట్ వాహనం ద్వారానే కచ్చితంగా జరగాలని అన్నారు. అందుకు అనుగుణంగా కావాల్సిన వాహనాలను పెంచుకోవాలని అందులో కావాల్సిన ప్రతి పనిముట్ల కిట్టు అందులోనే ఉండేటట్లు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఆ వాహనాలకు జియో ట్యాగ్గింగ్ ఉండాలని పేర్కొన్నారు. జియో ట్యాగ్గింగ్ వలన ఎక్కడ వాహనం ఉందని ట్రాకింగ్ చేసుకొనే వెసులు బాటు ఉండటం వలన త్వరితగతిన ట్రాన్స్ఫార్మర్ ఎక్కడ ఉందని తెలుసుకునే ఆవకాశం ఉంటుందని అన్నారు. తద్వారా ట్రాన్స్ఫార్మర్ తొందరగా మార్చే ఆవకాశం ఉంటుందని వివరించారు. పొలాల్లో వదులుగున్న లైన్లను నివారించడానికి ఇక నుండి 9. 1 మీటర్ మధ్య స్తంభాలు ఏర్పాటు చేయాలనీ అన్నారు. వ్యవసాయ సర్వీసుల మంజూరు వేగవంతం చేయాలనీ కొరారు. అన్ని సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబర్ 1912 ఉండాలని అందుకు విస్తృత ప్రచారం చేయాలనీ కోరారు. విద్యుత్ ప్రమాదాలను జీరో స్థాయికి తీసుకురావడానికి పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టలని కోరారు. వంగిన పోల్స్, లూజు లైన్ లు, తుప్పు పట్టిన పోల్ లను, లైన్ క్రాసింగ్, డబుల్ ఫీడింగ్ వచ్చే వాటిని గుర్తించాలన్నారు. వీటన్నిటిని మార్చడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. వీటితో పాటు విద్యుత్ ప్రమాదాలపై భద్రతా జాగ్రత్తలను రైతులకు వివరించాలన్నారు.విద్యుత్ అధికారుల పొలంబాట కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని ,ఇందులో కరెంటు సరఫరా, వోల్టేజ్ గురించి వ్యవసాయ మోటార్లకు సంబంధించిన విషయాల పై మరింత అవగాహన రైతులకు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంఛార్జ్ డైరెక్టర్లు బి. ఆశోక్ కుమార్, టి . సదర్ లాల్ ,వి . తిరుపతి రెడ్డి , టి . మధుసూదన్ , సి.జి.ఎంలు తిరుమల రావు , అశోక్ , రాజు చౌహాన్ , కె.ఎన్ గుట్ట, బికం సింగ్ , జియంలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనాన్ని జయప్రదం చేయండి..

- మండల కన్వీనర్ బొంకూరి రాజు



**ఎల్కతుర్తి, అక్టోబర్30(ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ కూడలిలో ధర్మసమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళన కరపత్రాలను మండల కన్వీనర్ బొంకూరి రాజు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు మంద రమేష్ మాట్లాడుతూ మెజార్టీ ప్రజలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల శ్రామిక ప్రజల శ్వేదంతో రక్తంతో తడిచిన నేల మన తెలంగాణ భూమి ఈ భూమిపై మనకు విలువ లేదు గౌరవం లేకుండా కడజాతి ప్రజలుగా చూడబడుతున్నాం ఆర్థిక సామాజిక రాజకీయ సమానత్వం లేకుండా అణిచివేయబడుతున్నాం అన్నారు.అణగారిన వర్గ ప్రజలను దుఃఖం నుండి విముక్తి చేయడానికి ఏర్పడిన పార్టీ ధర్మ సమాజ్ పార్టీ అన్నారు.అందరికీ నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం, ఉపాధి అర్హులైన వారందరికీ ఒక ఎకరం భూమి నాలుగు గదుల ఇల్లు సాధన కొరకై ధర్మ సమాజ్ పార్టీ ధర్మ యుద్ధం చేయబోతుందన్నారు.నవంబర్ 3న ఆదిభట్లలో జరిగే కార్యకర్తల మహాసమ్మేళనాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మంద రమేష్, ధర్మ స్టూడెంట్ యూనియన్ జిల్లా కన్వీనర్ ఠాగూర్, మండల కన్వీనర్ బొంకూరి రాజు, ముఖ్య నాయకులు ఎల్తూరి రాజేష్, జనగాని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకశిల హై స్కూల్లో పర్యావరణహిత దీపావళి వేడుకలు..



**హన్మకొండ, అక్టోబర్30:**
భారతీయ ధర్మానికి, సంస్కృతికి ప్రతీకగా జరుపుకొనే దీపావళి పండుగ పర్యావరణహితంగా, కాలుష్యరహితంగా జరుపుకోవాలని కేయూసీ రోడ్, హన్మకొండ నందుగల ఏకశిల హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి చక్కగా ముస్తాబై దీపపు ప్రమిదలతో ప్రదర్శనలు ఇచ్చారు. దీపాలు మరియు పూలతో అలంకరించిన రంగురంగుల రంగవల్లులు అందరిని ఆకర్షించాయి. దీపావళి పర్వదిన విశిష్టతను తెలియజేస్తూ, ఆధునిక రసాయనాలతో రూపొందుతున్న బాణ సంచాను ఉపయోగించడం వల్ల కలుగుతున్న అనర్థాలను, వాటి వల్ల మానవాళికి కలిగే ప్రమాదాలను వివరించడం జరిగింది. కాలుష్య రహిత దీపావళిని ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించి జరుపుకోవాలని సూచిస్తూ, ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ, పర్యావరణానికి హాని చేయని బాణాసంచాను మాత్రమే ఉపయోగించి సురక్షిత దీపావళి పండుగను జరుపుకోవాలని విద్యార్థులకు సూచిస్తూ, అందరికీ దీపావళి పండుగ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి , ప్రిన్సిపాల్ బేతి శైలజ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వేణుగోపాల్, స్వప్న ,స్వాతి, కల్పన, సుమలత , మమత, లక్ష్మి, స్వాతి ,వైశాలి, నాగలక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల పెంపు నిలుపుదల బిఆర్ఎస్ ఘనతె

- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్



**ఎల్కతుర్తి, అక్టోబర్30(ప్రజా జ్యోతి):**
విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్ చార్జీలను పెంచాలన్న విజ్ఞప్తి కి వ్యతిరేకంగా ప్రజల తరపున బీఆర్ఎస్ పార్టీ పోరాడి విద్యుత్ చార్జీలు పెంచకుండా విజయాన్ని సాధించింది. ఈఆర్సీ పై ఒత్తిడి తెచ్చి సామాన్యులపై అధిక ధరల భారం మోపకుండా చూశామని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్ అన్నారు. ఈ సందర్భంగా నాయకులు సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, మాజీ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు, సీనియర్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి, చెవుల కొమురయ్య, దేవేందర్ రావు, బాబురావు, పోచయ్య. ఎంకే యాదవ్, రవి యాదవ్, గోపగాని తిరుపతి, బరీదుల రాజిరెడ్డి, శ్రీపతి సంపత్, రాజారెడ్డి, సుర సాంబరాజు, పాటి భగవాన్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లింగాల సుభాష్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ యువ నాయకులు ఇమ్మానుయేల్ రాజ్.



**రఘునాథ్ పల్లి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి)**
తెలంగాణ కిసాన్ సెల్ కన్వీనర్ లింగాల సుభాష్ రెడ్డి అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని వారి సేవలను పార్టీ కోల్పోవడం చాలా బాధాకరమైన విషయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు సింగపురం ఇమాన్యుల్ రాజు అన్నారు బుధవారం రఘునాథపల్లి మండలంలోని ఇబ్రహింపురం గ్రామానికి లోని లింగాల సుభాష్ రెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి చెప్పడానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .పార్టీ కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకుడిని కోల్పోవడం జీర్ణించుకోలేని విషయమన్నారు.వారి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో లింగాల జగదీష్ రెడ్డి,బాలరాజు,నాగయ్య,యువ నాయకులు చాగంటి మణి, చేపూరి రాజశేఖర్,ఉప్పారి గణేష్, ప్రతిష్ తదితరులు పాల్గొన్నారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించిన గూడూరు సిఐ బాబురావు.



మహబూబాద్ జిల్లా 30 అక్టోబర్ (ప్రజా జ్యోతి)

గూడూరు మండలం బస్టాండ్ ఆవరణలో వాహనాల తనిఖీలు నిర్వహించారు గూడూరు సిఐ బాబురావు. దీపావళి పండుగ సందర్భంగా వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం చేయడం జరిగింది. వాహనదారుల వద్ద సరైన పత్రాలు ఉన్నావో లేదో పరిశీలిస్తూ తనిఖీలు నిర్వహించారు. ఎవరైన మద్యం మత్తులో వాహనాలు నడిపితే వారిపై చట్టరీత్య చర్యలు తప్పదని హెచ్చరించారు 18 సం. ల లోపు పిల్లలు వాహనాలు నడపరాదని నడిపితే వారిపై మరియు వారి కుటుంబ యజమాని పై కేసు నమోదు చేస్తామని తెలియజేశారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనుల నిధులు విడుదల చేయాలి

–టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్మడి అశోక్

పాలకుర్తి అక్టోబర్ 30( ప్రజా జ్యోతి)



పాఠశాలలఅభివృద్ధికి,విద్యార్థులకు నీటి వసతి, ఎలక్ట్రిసిటీ, సానిటరీ మైనర్ రిపేరుల పనులు చేయడానికి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పనులు చేయబడిన పనులకు నిధులు వెంటనే విడుదల చేయాలని టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్మడి అశోక్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో మీడియా సమావేశంలో ఉమ్మడి అశోక్ మాట్లాడుతూ పై అధికారుల ఆదేశాలతో పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు పనులు పూర్తి చేయడం జరిగిందని ప్రభుత్వం 25 శాతం నిధులు మాత్రమే అడ్వాన్సుగా చెల్లించడం జరిగిందని, పనులు పూర్తయి ఐదు నెలలు అయిన నిధులు రాక ఇబ్బంది పడుతున్నారని కలెక్టర్, డీఈవో, ప్రభుత్వ అధికారులు చొరవతో పూర్తి నిధులు చెల్లించాలని కోరారు.

## కుల గణన ఎన్యుమరేటర్లకు శిక్షణ.



వెంకటాపురం అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి) :

ములుగు జిల్లా వెంకటాపురం మండలం బుధవారం కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల గణన సర్వే కొరకు నియమించిన ఎన్యూమ రేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి మహమూద్ ప్రారంభించారు. సర్వేను విజయవంతం చేయడానికి ఎన్యుమరేటర్లకు తగు సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య,మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేంద్రప్రసాద్,విద్యాశాఖ ధికారి జీవివి సత్యనారాయణ,వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

# బి.సి లకు అన్యాయం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- బి.సి లకు అన్యాయం చేస్తే యుద్ధమే
- ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్
- ఆల్ ఇండియా ఒబిసి జాక్, తెలంగాణ పూలే యువజన సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో నిరసన దీక్ష



హన్మకొండ, అక్టోబర్30(ప్రజా జ్యోతి):

తరతరాలుగా అణచివేయబడుతున్న బి.సి సమాజాన్ని మరింత అణచివేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కుట్రలు చేస్తున్నారని, ఆ కుట్రలో భాగమే ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన ఇడబ్ల్యుఎస్ కు మద్దతు చేకూరే విధంగానే తెలంగాణ ప్రభుత్వం జి ఓ 29 ను తీసుకొచ్చిందని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. జి ఓ నెం. 29 రద్దు, ఇడబ్ల్యుఎస్ రద్దు, కుల జనగణన విధి విధానాలపై స్పష్టత కోరుతూ హన్మకొండ జిల్లా కేంద్రం జయశంకర్ పార్కు ధర్నా చౌక్ వద్ద ఆల్ ఇండియా ఒబిసి జాక్, తెలంగాణ పూలే యువజన సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఒక్క రోజు నిరసన దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. బి.సి ల సమస్య దేశ వ్యాప్త సమస్య అని, ప్రపంచంలోనే అత్యంత పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో 60 శాతం జనాభా కలిగిన బి.సి లు రాజకీయ అవకాశాలు లేక, రాజ్యాంగపరమైన అవకాశాలు ఎంతో నష్టపోతున్నారని, స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు దాటినా బి.సి కుల జనగణన జరపకుండా దేశాన్ని ఏలిన అన్ని పార్టీలు ద్రోహం చేస్తున్నారని అన్నారు. బి.సి పొలిటికల్ జాక్ కన్వీనర్ సంగారెడ్డి సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ ఇడబ్ల్యుఎస్, జి ఓ నెం. 29 రద్దు చేసి బహుజన సమాజానికి న్యాయం చేయకుంటే రానున్న రోజుల్లో దేశ వ్యాప్తంగా బి.సి ఉద్యమం చేపట్టి రాజ్యాధికారం చేపడుతామని అన్నారు. బి.సి హక్కుల సాధన ఉద్యమానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని, బి.సి ల ఐక్యత కోసం ముందుంటానని అన్నారు. తెలంగాణ పూలే యువజన సంఘాల సమాఖ్య అధ్యక్షులు తాడిశెట్టి క్రాంతికుమార్ మాట్లాడుతూ జోడో యాత్రలో సామాజికన్యాయం కోసం రాహుల్ గాంధీ చెప్పిన మాటలను నమ్మి బహుజన సమాజం కాంగ్రెస్ కు మద్దతుగా నిలిచిందని, తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ ను మరచి పాలన కొనసాగిస్తుందని, జి.ఓ 29 వల్ల బహుజన ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. సమగ్ర కుల జనగణనపై స్పష్టమైన విధి విధానాలను రూపొందించి ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని అన్నారు. కుల జనగణన జరిపి జనాభా దామాషా ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పులి శ్రీనివాస్ గౌడ్ డాక్టర్ చింతం ప్రవీణ్, సోమ రామమూర్తి, బి.సి జాక్ చైర్మన్ తిరునహరి శేషు, జాతీయ బి.సి సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యాం యాదవ్, బి.సి ఇంటలెక్చువల్ ఫోరం నాయకులు ప్రొఫెసర్ గడ్డం భాస్కర్, గౌడ సంఘం రాష్ట్ర బొనగాని యాదగిరి గౌడ్, ముస్లిం మైనార్టీ నాయకులు నయీం, కె యు విద్యార్థి నాయకులు వీరాస్వామి, తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# మత్స్యకారుల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.. చైర్మన్ వీరన్న వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం..

డోర్నకల్ అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి)





మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పట్టణ కేంద్రంలోని బతుకమ్మ చెరువు బంధం చెరువులో బుధవారం మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా మత్స్యశాఖ అధ్యక్షుడు కునవరపు శంకర్ అధ్యక్షతనలో ముఖ్యఅతిథిగా చైర్మన్ వీరన్న, వైస్ చైర్మన్ కేశ బోయిన కోటిలింగం అధికారులు మత్స్య శాఖ సభ్యులతో కలిసి 96,000 వేల చేప పిల్లల పంపిణీలో చేశారు ఈ సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్ మాట్లాడు తూమత్స్యకారుల ఆర్థిక అభివృద్దే ధ్యేయంగా చేప పిల్లలు పంపిణీ చేసినట్లు తెలిపారు.నియోజకవర్గంలో అన్ని మండలాల్లో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని వారు సూచించారు. లితదనంతరం మత్స్యశాఖ అధ్యక్షుడు కూనవరపు శంకర్ మాట్లాడుతూ: చేప పిల్లల జూన్ నెలాఖరిలో పంపిణీ జరిగితే డిసెంబర్ నాటికల్లా చేపలు సైజుకు వచ్చేవని మత్స్యకారులకి ఎలాంటి నష్టం చేకూరేది కాదని నవంబర్ ముందు పిల్లలు పంపిణీ జరిగితే నష్టం వస్తుందని వారు తెలిపారు.దీన్ని దృష్టిలో ఉంచుకొని మత్స్య సహకార సంఘాలకు చెరువుల్లో నీటి నిల్వ, వాటి విస్తీర్ణాన్ని పరిగణనలోకి తీసుకొని చేప పిల్లలకు బదులు నగదు రూపంలో నిధులు విడుదల చేయాలని కోరారు. ఇలా చేస్తేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరనుందని, ఇదే సమయంలో మత్స్యకారులకు వృత్తిపరంగా ఆర్థిక చేయూత ఇచ్చినట్లవుతుందని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.ఈ ఏడాది చెరువుల్లో, కుంటల్లో వేయడానికి గతేడాది పంపిణీ చేసిన చేప పిల్లల సంఖ్యలో సగం మాత్రమే ఇస్తామని ప్రభుత్వం నిబంధనలు విధించడం సరికాదన్నారు. దీని వల్ల చేప పిల్లల మీద ఆధారపడిన సంఘాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పునరాలోచన చేయాలని, గతేడాది తరహాలో పూర్తి స్థాయిలో పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధన మేరకు మూడు లక్షల అరవై వేల చేప పిల్లలను ఉచితంగా పొందిన చెరువులకు ఈసారి 96 వేల చేప పిల్లలు మాత్రమే పంపిణీ చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్, ప్రమోటర్ ధనుంజయ, కౌన్సిలర్ బురగల శరత్, కో ఆప్షన్ మారబోయిన రామచంద్రం, మాజీ సర్పంచ్ మాద శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు రామ్మూర్తి, మండల ఉపాధ్యక్షులు రెడ్డబోయిన శంకర్, డైరెక్టర్ కొమురయ్య, యుగేందర్, భూక్య శంకర్, వెంకటేశు శివ, వాసు, ఫుల్ సింగ్, సభ్యు లు శ్రీనాథ్, వెంకటేష్, గోపికృష్ణ, మామిడి సాంబమూర్తి, సురమధు, వీరభద్రం, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజల కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుంది

**పాలకుర్తి అక్టోబర్30( ప్రజా జ్యోతి )**

తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ చార్జీలను 18,500 కోట్లు మారాన్ని ప్రజలపై పడకుండా పోరాటంతో సాధించామని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,హరీష్ రావు,దయాకర్ రావు, జగదీష్ రెడ్డి మేరకు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ ఆధ్వర్యంలో బుధవారం బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పసునూరి నవీన్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై 18,500 కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని మోపాలనే ప్రయత్నాన్ని, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రులు హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, జగదీశ్ రెడ్డిలు, రాష్ట్ర ప్రజలపై భారం పడకుండా చేశారని తెలిపారు. అధికారం ఉన్న లేకున్నా ప్రజల కోసం పని చేసే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అన్నారు. కార్యక్రమంలో పుష్కరి శ్రీనివాసరావు, పార్టీ మండల ప్రధాన



కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పట్టణ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, నాయకులు కత్తి సైదులు, మాటూరి యాకయ్య, శ్రీపాల్, ఎఫ్ఎసిఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, ఎల్లయ్య, మహేందర్ నాయక్, కమ్మగాని వెంకటేశ్వర్లు, గాదెపాక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# జెమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం

**- మండల కమిటీ సమావేశంలో**

**-సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**

**మరిపెడ,అక్టోబర్0 (ప్రజా జ్యోతి)**

ఒకే దేశం ఒకే ఓటు నినాదంతో బిజెపి ఆర్ఎస్ఎస్ విధానాలను నరేంద్ర మోడీ అమలు చేస్తున్నారని జెమిలిఎన్నికలతో ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా ఉంటుందని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు.బుధవారం మరిపెడ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో మండల కార్యదర్శి దుండి వీరన్న అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య తో కలిసి సాదుల శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా లాంటి దేశంలో అధ్యక్ష పాలన కొనసాగిస్తుండగా దేశంలో అధ్యక్ష పాలన కొనసాగించడానికి గల్లి నుండి ఢిల్లీ దాకా జెమిని ఎన్నికల నినాదాన్ని లేవనెత్తినట్లు తెలిపారు.ఎన్నికల్లో భారీ ఖర్చు తగ్గించడానికి ఎన్నికలు తీసుకొస్తున్నామని చెప్తున్నప్పటికీ ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూ దేశంగా భారతదేశ అన్ని మార్చాలని ఉద్దేశంతో నరేంద్ర మోడీ కేంద్ర క్యాబినెట్లో ఆమోదం తెలపడం నిజంగా సిగ్గుచేటు అన్నారు. అంతేగాక భారతదేశంలో మణిపూర్ రాష్ట్రంలో గత సంవత్సరం నుండి రెండు తెగల మధ్య జరిగిన తగాధను రాష్ట్రం అల్లకల్లోలం అవుతుండగా కనీసం ఆ రాష్ట్రాన్ని సందర్శించడానికి మొఖం చూపని నరేంద్ర మోడీ దేశంలో మత ఘర్షణలు విదేశాలనురెచ్చగొట్టడంలో ముందున్నారని ఆరోపించారు. దేశంలో మూడోసారిఅధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోమతఘర్షణలను సృష్టించడానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు. రానున్న కాలంలో భారత ప్రజాస్వామ్య లౌకికవాదాన్ని కాపాడడం కోసం వామపక్షాలు లౌకిక శక్తులు పెద్ద ఎత్తున



ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ డిసెంబర్ నాటికి సంవత్సరం పూర్తిచేసుకుంటుందన్నారు.ఉచిత బస్సు ,ఉచిత కరెంటు, తదితర అంశాలు మినహా ఇచ్చిన వాగ్దానాలను పూర్తి చేయడానికి ప్రభుత్వం ధైర్యంచేయలేకపోతుందన్నారు. రైతు రుణమాఫీ పూర్తి కాలేదని, గత ఎన్నికల్లో 420 హామీలను ఇచ్చిందన్నారు. మహిళలకు 2500 ఎకౌంటువేస్తామన్నారు, ఉచిత గ్యాస్ కనెక్షన్లు పూర్తిస్థాయిలో అమలు కాలేదు, ఉపాధి కూలీలకుసంవత్సరానికి12000ఇస్తామన్నారు, ఆసరా పింఛన్లు 4 వేలకుపెంచుతామన్నారు. వాటిని అమలు చేయకుండా కాలం గడుపుతుందని ఆరోపించారు. జిల్లాలో సిపిఐ(ఎం) మహాసభలు జరుగుతున్న సందర్భంగా అన్ని మండల మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా మహాసభలు నవంబర్ 16,17 తేదీలలో డోర్నకల్ మండల కేంద్రంలోనిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో మండల నాయకులు బాణాల రాజన్న,నందిపాటి వెంకన్న,గుండగాని మధుసూదన్,కొండ ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ వ్యతిరేక శక్తులను తిప్పికొడదాం

**- జేఎంఎం జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్**

**- మరిపెడలో పాదయాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

**మరిపెడ,అక్టోబర్30 (ప్రజా జ్యోతి)**



మతోన్మాద బిజెపి ప్రభుత్వంరాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలాగా న్యాయస్థానాలను చేతుల్లో ఉంచుకొని దళితులను విచ్ఛినం చేసే కుట్రలు చేస్తుందని జాతీయమాలమహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ మండిపడ్డారు.బుధవారం మరిపెడ మండలంలోని స్థానిక విశ్రాంతి భవనంలో జాతీయ మాల మహానాడు తలపెట్టిన 'మాలల మహా పాదయాత్ర' పోస్టర్ ను అయనఆవిష్కరించారు.ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షుడు గుమ్మడి ప్రభాకర్ తో కలిసి మాట్లాడుతూ.. దళితులను విచ్ఛినం చేసే కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీలను వర్గీకరించొద్దని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ దళితుల ఐక్యత కోసం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ సారథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మాలల మహాపాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మానుకోట జిల్లాలో పాదయాత్ర మరిపెడ మండల కేంద్రానికి ఈనెల31న(గురువారం) సాయంత్రానికి చేరుకుంటుందని, జిల్లాలో మూడు రోజులపాటు పాదయాత్ర కొనసాగుతుందని మాలలు వర్గీకరణను వ్యతిరేకించే శక్తులంతా కదలి వచ్చి స్వాగతం పలికి పాదయాత్రలో పాల్గొనాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాల జర్నలిస్టుఅసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చంద శ్రీనివాస్,గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్,జిల్లా కార్యదర్శి మెరుగు సంజీవ,జేఎం ఎం జిల్లా కార్యదర్శి బెస్తం సంజీవరావు, ఉద్యోగుల సంఘం నాయకులు సంకి ఏసుదాసు,సంఘ మండల నాయకులు కామండ్ల వెంకన్న కాపర్తి వీరన్న బల్లెం రమేష్ అప్పయ్య గుమ్మడి అక్షిత్ కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి సాందీపని ఒకేషనల్ కళాశాల లో ఘనంగా ఫ్రెషర్స్ డే




**మరిపెడ,అక్టోబర్30 (ప్రజా జ్యోతి)**

మహబూబాబాద్ జిల్లామరిపెడ మండల కేంద్రంలో శ్రీ సాయి సాందీపని ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ రామచంద్రయ్య మాట్లాడుతూ 2024-25 బ్యాచ్‌కు స్వాగతం పలికేందుకు బుధవారం కళాశాలలో ఫ్రెషర్స్ పార్టీని ఏర్పాటు చేశారు. కొత్తవారికి కళాశాల వాతావరణంతో పరిచయం మరియు వారి సృజనాత్మకతను ప్రోత్సహించడంతోపాటువారిఆత్మవిశ్వాసాన్న పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అనిఅన్నారు నూతన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం నూతన విద్యార్థులకు కళాశాలయాజమాన్యం, అధ్యాపకులు ఘనంగా స్వాగతం పలికారు.ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా సాయిదత్త ఒకేషనల్ జూనియర్ కాలేజ్,మహబూబాబాద్ రెస్పాండెంట్ మల్లేశం మరియు అధ్యాపకులు ఉప్పలయ కిరణ్, సత్యనారాయణ, దేవేందర్,శ్రీలత, మౌనిక మరియు విద్యార్థులు కేశవర్ధన్ యశ్వంత్, చరణ్ మరియు మొదటి సంవత్సర విద్యార్థులు పాల్గొన్నారు . ఈకార్యక్రమంలో విద్యార్థుల డాన్స్ మరియు పాటలు అందరినీ అలరించాయి.

# కారు బైక్ డీ.. ఒకరి మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు



**దేవరుప్పుల అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):**

కారు - ద్విచక్రవాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన దేవరుప్పులలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై సృజన్ కుమార్ తెలిపిన వివరాల వివరాల ప్రకారం.. మండలంలోని మాదాపురం గ్రామానికి చెందిన పందేనబోయిన మల్లేష్ (47) వీఆర్ఏ, పేరపు రామకృష్ణ (34) వీఆర్ఏ , ధర్మాపురం గ్రామానికి చెందిన దౌపాటి అనిల్ (27) టీ - సేవ నిర్వాహకుడు వీరు ద్విచక్ర వాహనంపై జనగామ నుండి దేవరుప్పుల కు వస్తుండగా మార్గ మధ్యలోని చింతబావి తండా వద్దకు చేరుకునే సరికి సూర్యాపేట వైపు నుండి జనగామ వైపుకు వస్తున్న ఓ కారు వీరి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది.ఈ ఘటనలో పందెనబోయిన మల్లేష్ అక్కడిక్కడే మృతి చెందాడు. పేరపు రామకృష్ణ, దౌపాటి అనిల్ లకు తీవ్ర గాయాలు అయ్యాయి. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై సృజన్ కుమార్ చికిత్స నిమిత్తం వెంటనే పోలీస్ వాహనంలో పోలీస్ కానిస్టేబుల్ లు యాకూబ్, అశోక్, మసూద్ లు క్షతగాత్రులను జనగామ ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. ఈ ఘటనకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గంజాయి కేసులో నిందితుడికి జైలు, జరిమానా విధింపు

స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, అక్టోబర్ 30 ( ప్రజాజ్యోతి ) :

గత సంవత్సరం 2023లో మధ్యప్రదేశ్ రాష్ట్రంనికి చెందిన నిందితుడు రాజ్‌కుమార్ కోల్ గంజాయి అక్రమ రవాణా చేస్తూ స్టేషన్ ఘణపురం పోలీస్ వారికి పట్టుబడగా, నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. కోర్ట్ లో దర్యాప్తు అధికారి రాఘవేందర్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఛార్జ్ షీట్ దాఖలు చేయగా వేణు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సంతోష్ , కోర్ట్ హెడ్ కానిస్టేబుల్, కోర్ట్ లైసన్ ఆఫీసర్ సారంగపాణి, ఏ ఎస్సై కేసు కు సంబందించిన తగిన ఆధారాలు మరియు సాక్షులను కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా జనగామ స్టీవెన్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేసు వాదించగా బుధవారం జనగాం జిల్లా కోర్ట్ న్యాయమూర్తి రవీంద్ర శర్మ గంజాయి కేసు లోని నిందితుడికి 14 నెలల కఠిన కారాగార శిక్ష మరియు రూ.20,000/- జరిమాన విధించారు . ఈ కేసు విషయంలో గుజ్జేటి వేణు, ఇన్‌స్పెక్టర్ అఫ్ పోలీస్, కోర్టు హెడ్ కానిస్టేబుల్ సంతోష్ లను జనగామ డీసీపీ రాజా మహేంద్ర నాయక్, ఏసీపీ భీమ్ శర్మ లు అభినందించారు.

## మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

-ధర్మ సమాజ్ పార్టీ నాయకుడు దూడపాక శ్రీకృష్ణ




మొగుళ్లపల్లి అక్టోబర్ 30 ప్రజాజ్యోతి:

నవంబర్ 3న హైదరాబాద్ ఆదిభట్లలో జరుగుతున్న ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యకర్తల మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ధర్మసమాజ్ పార్టీ మండల నాయకులు దూడపాక శ్రీకృష్ణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు అగ్రవర్ణాలతో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని తెలియజేయడానికి వారికి హక్కులను కల్పించడానికి రాజకీయ అవగాహన కల్పించడానికి ప్రజలకు రాజకీయాలలో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు 90 శాతం ప్రజలు 90% రాజకీయ రిజర్వేషన్ కోసం అవకాశాలు కల్పించుకోవాలని అది మన హక్కుగా భావించి ఎస్సీ ఎస్టీ బిసి ప్రజలు ఏకమై ముందుకు రావాలని మనకు కావాల్సిన రాజ్యాంగ హక్కు విద్య వైద్యం ఉపాధి ఇల్లు భూమి సమాన వాట కోసం జరుగుతున్న పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# టీచర్ల సంఘం పేరుతో బడికి డుమ్మా

- రాష్ట్రస్థాయి నేతలమంటూ మండలానికి ముగ్గురు నలుగురు రాజకీయ నాయకుల్లాగా హంగామాలు.
- కొన్ని మండలాల్లో కొత్త ఉపాధ్యాయులను సైతం ఐడి కార్డుల పేర వసూళ్ళ దందా

మరిపెడ,అక్టోబర్30 (ప్రజా జ్యోతి)



మహబూబాబాద్ జిల్లాలో ఓ సంఘం కార్యకలాపాలు పలు విమర్శలకుతావిస్తుంది మహబూబాద్ జిల్లాలో ఓఉపాధ్యాయ సంఘంచేస్తున్నకార్యకలాపాలు విమర్శలకు.. తావిస్తుంది పూర్తి వివరాల్లోకి.. వెళితే ఈ మధ్యకాలంలో జిల్లాలోనిమండలంలోఉపాధ్యాయ సంఘం పేరా వారు కొత్తగా వచ్చినఉపాధ్యాయులను చేర్పించే క్రమంలో ఆరోజుకొన్నిమండలాల్లో చేరికలు పదుల సంఖ్యలో ఉంటే ఓ సంఘం సంబంధించిన వ్యక్తులే 20 నుండి 30 మంది ఉపాధ్యాయులు ఎలాంటి సెలవులు పెట్టకుండా ఎంఈఓ కార్యాలయం దగ్గర తిష్ట వేసిన ఉదయం నుండి సాయంత్రం వరకు అక్కడే ఉన్నారు అయినా స్థానిక ఎంఈఓ పట్టించుకున్న దాఖలాలు ఎక్కడ కనబడలేదు.ఐడి కార్డుల పేరాబడికి ఎగనామం ఓ సంఘం రాష్ట్రస్థాయినాయకులంటు ఒకరు జిల్లాస్థాయి అంటు ఒకరు మండల స్థాయి అంటూ ఒకరు వీరంతా ఆయా కాంప్లెక్స్ లలో బడులకు ఎగనామం పెట్టి ఐడి కార్డుల పేరా కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు సర్వీస్ చేస్తున్నట్లు హంగామా ఆర్భాటం చేస్తూ బడులకు వెళ్లకుండా ఎంఈఓ మావోడే కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మావోడే ఏదైనా మేమే చేస్తాం అంటూ కొత్తవారిని సైతం పక్కదారి పట్టిస్తున్నారు. కొందరు కొన్ని మండలాల్లో డబ్బులు వసూలు చూస్తున్నారనే విమర్శలు కూడా వస్తున్నాయి అని వేరే సంఘాలు ఆరోపిస్తున్నాయి.డి డి వో లు సీఆర్పీలు చేయవలసిన పనులు కూడా వీరే బడులకు ఎగనామం పెట్టి ప్రతిరోజూతిరుగుతున్నారనే ప్రచారం కొనసాగుతుంది.ఎమ్మెల్సీ ప్రచారం పేర బడులకు ఎగనామం ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థిని గెలిపించాలంటూ బడులకు ఎగనామం పెట్టి పాఠశాల తిరుగుతూ ప్రచారం చేస్తున్న సంబంధిత విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టుగా ప్రవర్తిస్తున్న తీరు పలు విమర్శలకు తావిస్తుంది.కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సహితం సంఘ ప్రచారంకొన్ని మండలంలో సిగ్గు ఎగ్గు లేకుండా కాంప్లెక్స్ పరిధిలో ఉపాధ్యాయులకు అండగా ఉండవలసిన ప్రధానోపాధ్యాయులు సైతం ఓ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సైతం పాల్గొనడం పలు విమర్శలకు తావిస్తుంది..కొందరు బిల్లుల పేరా బడులకు దూరం కొందరు ఉపాధ్యాయులు ఎన్నో ఏళ్లుగా ఎమ్మార్సీలో తిష్ట వేసి వారి వారి బడులను వదిలి బిల్లుల పేరా వసూళ్లకు పాల్పడుతున్నారు మెడికల్ బిల్ కింత , సలందర్ లీవ్ లకింత అంటూ వసూళ్లు దావతులలో మునిగి తేలుతున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి కొత్త ఎంఈఓ లైనా వీరిని గాడిలో పెడతారో లేదో అని అనుమానం కలుగుతుంది.మండలానికి కొత్తగా వచ్చిన ఎంఈఓ లు సహితం వీరిని అదుపులో పెట్టలేకపోతున్నారనే విమర్శలు సైతం వస్తున్నాయి కొందరు ఎంఈఓ లు సైతం వీరికి మద్దతు ఇస్తున్నారని ప్రచారం కొనసాగుతుంది ఇలా చేసినట్లయితే వారు కూడా ఇరికాటంలో పడక తప్పదు. గతంలో వీరి నమ్ముకున్న మరిపెడ.. ఎంఈఓ లు సస్పెన్షన్ గురి అయ్యారు.గతంలో ఈ సంఘానికి అండగా ఉండి వారు ఏది చెప్తే అది చేసిన ఎంఈఓ లు మరిపెడ మండలంలో లక్షాధి రూపాయల అవినీతి లో కోరుకపోయి సస్పెన్షన్కు గురైన సంగతి అందరికీ తెలిసిందే.ఇప్పటికైనా మండల విద్యాశాఖ అధికారి విద్యా వ్యవస్థను గాడిలో పెట్టవలసిన అవసరం ఉంది.మరిపెడ మండల టీ ఎస్ యూటీ ఫ్ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో పనిచేసిన ఎంఈఓ పూల్ చంద్ అవినీతి అక్రమాలపై పూర్తి విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం గతంలో సమాచార హక్కు చట్ట ప్రకారం వివరాలు కోరిన సమాచారం ఇవ్వలేదన్నారు అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా విద్యావనరుల కేంద్రంలో బిల్లుల పేరా బడికి ఎగనామం పెడుతున్న వారిని వెంటనే బడికి పంపించాలని కోరుతున్నాం.. అని వేరే యూనియన్ వారు ఆరోపిస్తున్నారు.

# నూతన సబ్ స్టేషన్ నిర్మాణం విరమించాలని వినతి పత్రం అందజేత



కేసముద్రం ,అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి ):

కేసముద్రం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణం విరమించాలని చైతన్య నగర్ కాలనీకి చెందిన పలువురు మండల తాసిల్దార్, విద్యుత్ సూపర్ డెంట్ ఇంజనీర్ లకి బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 సంవత్సరాల క్రితం ఏర్పడిన కాలనీలో సుమారుగా వెయ్యి మంది జనాభా కలిసి నివసిస్తున్నామని, మా కాలనీ ఆనుకొని ప్రభుత్వ హాస్పిటల్ తాసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాలు ,మహిళా సాధికారత భవనం, రైతు వేదిక భవనాలు ఉన్నాయని ,ఇటీవల మాకు తెలిసిన సమాచారం మేరకు తాసిల్దార్ కార్యాలయ ఆవరణములో ఉండబడిన ఖాళీ స్థలమును నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు మంజూరు చేశారని తెలియజేయడం జరిగింది .ఎల్లప్పుడూ



జనసంచారముతో నిత్యం రద్దీగా ఉండే తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లయితే విద్యుత్ పరికరాలు కరెంట్ తీగలతో ప్రమాదాలు జరిగే అవకాశం ఏర్పడుతుంది. అనేక ఇబ్బందులు వాటిల్లడమే కాకుండా ప్రాణ నష్టాలు జరిగే అవకాశం ఉందని తక్షణమే అధికారులు స్పందించి వేరేచోట నూతన సబ్ స్టేషన్ నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొమ్ము స్వాతి రాహుల్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు వల్లందస్ రవి, టీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పందుల.సంజీవ, విఎచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేపాక శంకర్, ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ము రామకృష్ణ, బిర్రు సాంబయ్య,మురళీ,శ్రీను,నవీన్,ప్రేమ్,సతీష్,యాకయ్య,నాగయ్య, భరత్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.